TGTEL/25/A4111

# మంచితనం

జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక

manchithanamjournalist.online

శుక్రవారం, జూలై 31 2026, సంపుటి : 03 సంచిక : 15 - పేజీలు - 8 వెల : 5 రూ/..




## నిబంధనలు ఉల్లంఘిస్తే
# చర్యలు తప్పవు



హైదరాబాద్, జులై 30: గణేశ్ విగ్రహాల గరిష్ట ఎత్తు 16 అడుగులకు పరిమితం చేయాలని తయారీదారులను హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఆదేశించారు. వినాయక చవితి సమీపిస్తుంది. ఈ నేపథ్యంలో విగ్రహాల తయారీ దశ నుంచే భద్రతా నిబంధనలు కచ్చితంగా పాటించాలని వారికి స్పష్టం చేశారు. గణేశ్ ఉత్సవాలపై హైదరాబాద్ పోలీసులు ముందస్తు సన్నాహాలు చేస్తున్నారు. అందుకోసం గురువారం నగర సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన విగ్రహ తయారీదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రశాంతంగా, సురక్షితంగా, పర్యావరణహితంగా ఉత్సవాలు నిర్వహించడమే లక్ష్యమని ఈ సందర్భంగా వారికి సీపీ స్పష్టం చేశారు. గతేడాది హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో దాదాపు 23 వేల గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించినట్లు వివరించారు.విగ్రహాల రవాణా సమయంలో గతేడాది నాలుగు ప్రమాదాలు జరిగాయని నగర సీపీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో జాగ్రత్తలు తప్పని సరి అని వారికి సూచించారు. మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని తయారీదారులను కోరారు. చిన్న విగ్రహాల ప్రతిష్టాపనపై భక్తులకు అవగాహన కల్పించాలని వివరించారు. విగ్రహాల తయారీ కేంద్రాల్లో ఫైర్ సేఫ్టీ, సురక్షితమైన విద్యుత్ వైరింగ్ నిబంధనను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు.

# 2034 వరకూ నేనే ముఖ్యమంత్రిగా ఉంటా

## ◆ప్రపంచంతో పోటీ పడాలంటే ఈ విద్యా నాణ్యత సరిపోదు..
## ◆రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు.

హైదరాబాద్, జులై 30 : విద్యావ్యవస్థ రాష్ట్రంలో బలపడిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలోనూ ప్రపంచ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యావ్యవస్థ ఉండాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. 2034 వరకు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని స్పష్టం చేశారు. (గురువారం) ఎంసీహెచ్‌ఆర్‌లో ఫిన్‌లాండ్, జర్మనీ దేశాలలో పర్యటించి వచ్చిన ఉపాధ్యాయుల బృందంతో ఇంటరాక్షన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 'టీచర్ ఇంటర్నేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్‌చేంజ్' కార్యక్రమంలో భాగంగా ఫిన్‌లాండ్, జర్మనీ దేశాల్లో ఉపాధ్యాయుల బృందం పర్యటించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారు..జవాహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, పీవీ నర్సింహారావు వేసిన పునాదులతో ఇప్పుడు మన దేశంలో లైఫ్‌స్పాన్ పెరిగిందని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. రెసిడెన్షియల్ స్కూళ్లకు పీవీ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఇక్కడి పిల్లలు ప్రపంచంతో పోటీ పడాలని చెప్పారు. విద్యలో నాణ్యత పెరగాలని, పిల్లలకు పౌష్టికాహారం అందాలని సూచించారు. తెలంగాణలో తనకు తెలిసిన మేధావులు ఇద్దరేనని.. వారిలో కేకే, జైపాల్‌రెడ్డి అని అభివర్ణించారు. విద్య విషయంలో బాధ్యత తీసుకోవాలని కేకేను అడిగానని చెప్పుకొ చ్చారు. ఆయన సలహాదారుగా అనేక సూచనలు చేస్తున్నారని తెలిపారు. వెనకబాటుతనానికి కారణం చదువు లేకపోవడమేనని చెప్పుకొచ్చారు. చదువుకున్న ఎస్సీలు సమాజంలో మంచి స్థానంలో ఉన్నారని వివరించారు. ఆస్తులున్నా.. చదువు లేకపోతే సమాజంలో వెనకపడి పోతున్నారని వెల్లడించారు. విద్యార్థులను సమాజంలో గొప్పగా నిల బెట్టగలిగిన శక్తి ఉపాధ్యాయులకు ఉందని కొనియాడారు. ప్రతీ విద్యార్థిపై రూ.1,08,000 ఖర్చు తాము చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.పీవీ నర్సింహారావు రెసిడెన్షియల్ స్కూల్స్ ప్రారంభించారని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. సర్వేల్‌లో ఆ స్కూల్లోనే ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు చదువుకున్నారని ప్రస్తావించారు.స క్రమశిక్షణ లేకపోతే ఎంత తెలివి ఉన్నా పనికిరారని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




## మహిళా, శిశు సంక్షేమ శాఖపై
# సీతక్క సమీక్ష.



హైదరాబాద్, జులై 30: అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. సచివాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లాల వారీగా అంగన్వాడీ టీచర్లు, ఆయాలతో సదస్సులు నిర్వహించి వారి సూచనలు స్వీకరించాలని అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో టాయిలెట్లు, తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక వసతుల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. అలాగే అంగన్వాడీ టీచర్లు, ఆయాల యూనిఫార్మ్‌లను అక్టోబర్ మొదటి వారంలోగా సిద్ధం చేయాలని స్పష్టం చేశారు.రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో అడాప్షన్ సెంటర్లు ఏర్పాటు చేసే దిశగా చర్యలు వేగవంతం చేయాలని మంత్రి సీతక్క సూచించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17 అడాప్షన్ సెంటర్లు ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. అంగన్వాడీ టీచర్లు, ఆయాల నియామక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇప్పటికే 16 జిల్లాల్లో నోటిఫికేషన్లు జారీ కాగా మిగిలిన జిల్లాల్లో కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల పోషకాహారం, ఎదుగుదలపై శాంపిల్ సర్వే నిర్వహించి, దాని ఆధారంగా పోషకాహార కార్యక్రమాలను మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు లాప్స్ కాకుండా ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగించాలని మంత్రి అధికారులకు సూచించారు.

## రెండు దఫాలుగా ఏడు లక్షల
# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు



భద్రాద్రి కొత్తగూడెం, జులై 30: గత ప్రభుత్వం రూ.8 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని, పీకల్లోతు కష్టాల్లో ఉన్నప్పటికీ ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. (గురువారం) జిల్లాలోని చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో 45 లక్షల రూపాయల నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్, లో - లెవల్ కాజ్‌వేను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు, మహిళలకు ఉచిత బస్సు, రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చామన్నారు. రెండో విడతలో 2.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. దీంతో రెండు దఫాలుగా ఏడు లక్షల ఇందిరమ్మ ఇళ్లను పేదవారికి మంజూరు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ నగరంలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని మంత్రి వెల్లడించారు. మూడు, నాలుగో విడతలో ప్రతి ఒక్క అర్హుడైన పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో కులం, మతం, పార్టీ అని చూడటం లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేస్తున్న ఈ ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు ఆదరించాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తే..
## అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారు



న్యూఢిల్లీ, జులై 30: నీట్ ప్రశ్న పత్రం లీక్, విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం ఆందోళనకు దిగిన వారిపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారని రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులపై బాష్పవాయువు కూడా ప్రయోగించారని తెలిపారు. పోలీసుల తీరుపై కేంద్రం హోం శాఖ మంత్రి అమిత్ షా ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. గురువారం రాజ్యసభలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో చోటు చేసుకున్న పరిణామాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ఖర్గే మాట్లాడుతూ.. ఇంతటి దారుణ ఘటనకు అమిత్ షాదే బాధ్యత అని స్పష్టం చేశారు. దీనిపై ఇంతవరకు అమిత్ షా ఎలాంటి ప్రకటన చేయలేదంటూ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఢిల్లీ ఘటనపై నోరు విప్పి మాట్లాడాలంటూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ఖర్గే డిమాండ్ చేశారు. పేపర్ లీక్ వల్ల విద్యార్థులు నష్టపోవాలా? అని కేంద్రాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. నీట్ పేపర్ లీక్ కారణంగా.. చాలామంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆవేదనను అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా కేంద్రానికి ఖర్గే స్పష్టం చేశారు. విద్యార్థులకు జరిగిన నష్టాన్ని ఎవరు భర్తీ చేయాలి? అని మోదీ సర్కారును ఆయన నిలదీశారు. పేపర్ లీక్ అనేది తలదించుకోవాల్సిన అంశమని ఖర్గే అభివర్ణించారు. 2024లోనే ఈ బిల్లు ఎందుకు తీసుకురాలేదని కేంద్రాన్ని ఆయన ప్రశ్నించారు. యువత ఉగ్రవాదులు కాదు కదా? అని కేంద్రానికి ఖర్గే చురకలంటించారు.

# ఫార్ములా-ఈ కేసు

## - నేడు కోర్టుకు హాజరుకానున్న కేటీఆర్

హైదరాబాద్, జులై 30:ఫార్ములా ఈ కార్ రేస్ కేసు మరోసారి తెరపైకి వచ్చింది. ఫార్ములా ఈ-కారు రేసు కేసు విచారణలో భాగంగా మాజీ మంత్రి,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టుకు హాజరుకానున్నారు. ఈ కేసులో ట్రయల్ ప్రారంభం కానుండటంతో కోర్టు ఆదేశాల మేరకు ఆయన వ్యక్తిగతంగా హాజరవుతున్నారు.అసలు ఫార్ములా ఈ కార్ రేస్ వివాదం ఏమిటంటే? : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఫార్ములా ఈ-రేస్ నిబంధనలకు విరుద్ధంగా జరిగిందనేది ప్రధాన ఆరోపణ. క్యాబినెట్ అనుమతి లేకుండానే రూ.55 కోట్ల ప్రభుత్వ నిధులను యూకేకు చెందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్ (ఎఫ్ఈఓ) సంస్థకు బదిలీ చేశారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఏసీబీ దర్యాప్తు చేపట్టి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే ఈ ఆరోపణలను కేటీఆర్ పూర్తిగా తోసిపుచ్చారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులను తెచ్చిందని విమర్శించారు.ఏసీబీ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో గత ప్రభుత్వంలో మున్సిపల్ శాఖ మంత్రి ఉన్న కేటీఆర్‌ను ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. ఈ కేసులో అప్పటి మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అరవింద్ కుమార్ (ఏ2), హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి (ఏ3) లతో పాటు క్రీడా కన్సల్టెంట్ కిరణ్ మల్లేశ్వరరావు (ఏ4), ఎఫ్ఈఓ ప్రతినిధి అల్బెర్టో లాంగో (ఏ5)లను కూడా నిందితులుగా చేర్చారు.జైల్లో పెట్టాలని చూస్తున్నారు : ఫార్ములా ఈ-కార్ రేసింగ్ కేసులో కేటీఆర్ ఇప్పటికే ఏసీబీ విచారణకు పలుమార్లు హాజరయ్యారు. గతంలో విచారణకు హాజరైన సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ చట్టాలపై ఉన్న గౌరవంతో విచారణకు వెళ్లానని ఆయన వివరించారు. ఒకటే ప్రశ్నగౌరవంతో ఏసీబీ అధికారులు తిప్పి తిప్పి అడిగారని, అసలు ఈ కేసులో అవినీతి ఎక్కడ ఉందని అవినీతి నిరోధక శాఖ గౌరవంతో అధికారులని తానే ప్రశ్నించినట్లుగా కేటీఆర్ చెప్పారు.



## 'బిహార్ స్టైల్' జెన్ గ్ నిరసన

నీట్ పేపర్ లీకేజ్, విద్యా వ్యవస్థలోని లోపాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఇటీవలే దేశ రాజధాని దిల్లీ జెన్ జెడ్ నిరసనలతో అట్టుడికిపోయింది. సీజేపీ, నిరుద్యోగ యువత ధర్నాలు, ఆందోళనలు, నిరసన ప్రదర్శనలతో హోరెత్తించారు. ఈ క్రమంలో నిరసనకారులపై లాఠీచార్జ్ చేయగా పలువురు గాయపడ్డారు. అలాగే చెదురు మదురు హింసాత్మక ఘటనలు సైతం జరిగాయి. అయితే బిహార్‌లో జెన్ జెడ్ చేసిన నిరసనలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. నిరసన ప్రదర్శనల కొన్ని వీడియో క్లిప్‌లు ఫన్నీగా ఉండడంతో నెటిజన్లకు నవ్వు తెప్పిస్తున్నాయి. పట్నా సహా రాష్ట్రంలోని ఇతర నగరాల్లో ఆందోళన చేపట్టారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అయితే ఈ నిరసనల సమయంలో బిహార్ విద్యార్థులు చేసిన చేష్టలు అందరికి నవ్వు తెప్పిస్తున్నాయి. అందుకే ఈ ఆందోళనలను 'బిహార్ స్టైల్' జెన్ జెడ్ నిరసనగా పలువురు అభివర్ణిస్తున్నారు.

## హైదరాబాద్‌కు
# ఆరెంజ్ అలర్ట్.



హైదరాబాద్, జులై 30: హైదరాబాద్‌ను వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరంలోని పలు ప్రాంతాలు జలమయమవుతుండగా.. మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కొనసాగే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేయగా.. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు హెచ్చరిస్తున్నారు. మాన్సూన్, డిజాస్టర్, స్టాటిక్ థీమ్స్ ఆధారంగా హైడ్రా అధికారులు ప్రత్యేక అలర్ట్ జారీ చేసి. పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.వర్షాల ప్రభా వంతో నగరంలోని వాటర్ లాగింగ్ ప్రాంతాల్లో నీరు నిల్వ కాకుండా భారీ మోటర్లను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా ఐటీ కారిడార్‌లోని రాయదుర్గం, బయోడైవర్సిటీ, ఐకియా జంక్షన్ ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. మరోవైపు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద నీరు చేరడంతో హుస్సేన్ సాగర్ నిండుకుండలా మారింది. కూకట్‌పల్లి, బుల్కాపూర్, పికెట్ నాలాల నుంచి పెద్దఎత్తున వరద నీరు హుస్సేన్ సాగర్‌లోకి చేరుతోంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసీ అధికారులు సూచించారు.

శుక్రవారం,
జూలై 31 2026
TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక



## ప్రమాదకరంగా మారిన విద్యుత్ టవర్..
## అధికారులు వెంటనే స్పందించాలి: గ్రామస్తులు



**మంచితనం జర్నలిస్ట్ శామీర్‌పేట్**
శామీర్‌పేట్ మండలం అలియాబాద్ మునిసిపల్ కేంద్రంలో ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్ టవర్ ప్రమాదకరంగా మారడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలియాబాద్--లక్ష్మాపూర్ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న విద్యుత్ సబ్‌స్టేషన్‌లో గతంలో ఏర్పాటు చేసిన టవర్ కాలక్రమేణా తుప్పు పట్టి, దిగువ భాగం నుంచి వంగిపోయిందని స్థానికులు తెలిపారు. ఈ మార్గంలో నిత్యం వందలాది వాహనాలు, ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, టవర్ ఎప్పుడు కూలిపోతుందోననే భయంతో ప్రయాణికులు, గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో బలమైన గాలులు, భారీ వర్షాల కారణంగా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదం సంభవించకముందే సంబంధిత విద్యుత్ శాఖ, మునిసిపల్ అధికారులు వెంటనే స్పందించి టవర్‌ను పరిశీలించి అవసరమైన మరమ్మతులు లేదా తొలగింపు చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

## ప్రత్యేక ఓటర్ల సవరణ (SIR)లో వివరాలు నమోదు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:** ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమం (SIR)లో భాగంగా కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గారు తమ సొంత గ్రామమైన గాజులరామారంలో ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో స్వయంగా నమోదు చేసి సంబంధిత బీఎల్‌వో (దీూా) అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన ఓటరు తమ ఓటరు వివరాలను ఎన్యూమరేషన్ ఫారంలో పూర్తిగా, సక్రమంగా నమోదు చేసి సంబంధిత అధికారులకు సమర్పించాలని సూచించారు. ఓటరు జాబితా పారదర్శకంగా, తప్పులులేకుండా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొనాలని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ, ముఖ్యంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక ఓటర్ల సవరణ (ా×=) కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు విజ్ఞప్తి చేశారు.

## ‘సింగరేణి ఆస్తుల సంరక్షణలో శాలెం రాజు సేవలు చిరస్మరణీయం’



**రుద్రంపూర్, జూలై 30 :** కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా విశిష్ట సేవలందించి శుక్రవారం పదవీ విరమణ పొందనున్న ఎం. శాలెం రాజును ఏరియా ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు గురువారం ఏరియా ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏరియా సెక్యూరిటీ అధికారి అభిలాష్ మాట్లాడుతూ.. సింగరేణిలో ఎక్కడా లేని విధంగా కొత్తగూడెం ఏరియా ఎస్‌అండ్‌పీసీ కార్యాలయంలో ఫీడర్ క్యాంటీన్ ఏర్పాటు కావడం శాలెం రాజు చొరవతోనే సాధ్యమైందని తెలిపారు. అలాగే ఏరియాలోని వివిధ చెక్‌పోస్టుల్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అవసరమైన ఆధునిక సౌకర్యాలు కల్పించడంతో పాటు, వారి సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ అభిలాష్ ,ఐ ఎన్ టి యు సి ఏరియా ప్రెసిడెంట్ రజాక్ , ఏఐటిసి అసిస్టెంట్ ప్రెసిడెంట్ ఎస్ ఓ టు జి ఎం ఎం. గోవిందరావు,జూనియర్ ఇన్స్పెక్టర్ కామరాజు ఫిట్ సెక్రటరీలు మోహన్ రెడ్డి, మల్లికార్జున్, ఫంక్షన్ కమిటీ ఆర్గనైజర్ హానోకు రాజు షిఫ్ట్ జమేధర్స్ విక్టర్, కమల్ సింగ్, సీనియర్ సెక్యూరిటీ గార్డ్స్ జనార్ధన్ ,గౌస్ సుధాకర్ ,సంపత్ ,విజయ్, కుమార్ ,డేవిడ్ ,వెంకట్ , ప్రైవేట్ సెక్యూరిటీ సూపర్వైజర్స్ నూకరాజు ,దినేష్ ,యాదవ్ ఈశ్వర్ , ఏరియా ఎస్‌అండ్‌పీసీ సిబ్బంది, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డులు, అధికారులు పాల్గొని శాలెం రాజుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గునగల్ గ్రామంలో అభివృద్ధి పనుల పరిశీలన.. పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు



**మంచితనం జర్నలిస్ట్ యాచారం:**
యాచారం మండలంలోని గునగల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న డ్వాక్రా భవనం, అంగన్‌వాడీ సెంటర్--1 నిర్మాణ పనులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు గురువారం పరిశీలించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన సామాజిక భద్రతా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్మాణంలో ఉన్న డ్వాక్రా భవనం, అంగన్‌వాడీ సెంటర్ పనుల పురోగతిని పరిశీలించిన అధికారులు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామ ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందేలా అభివృద్ధి పనులను వేవంతం చేయాలని తెలిపారు. అనంతరం నిర్వహించిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు పెన్షన్లు అందజేసి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు పారదర్శకంగా చేరేలా అధికారులు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా సమర్థవంతంగా అమలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీడీవో రాధారాణి , పంచాయతీ కార్యదర్శి శోభారాణి , ఉపసర్పంచ్ మచ్చ అనిల్ కుమార్ , వార్డు సభ్యులు పంతంగి సుగుణమ్మ , పంతంగి మహేష్ , కొంగర సాయిచరణ్ తదితరులు పాల్గొన్నారు.





# న్యూ రాజీవ్ గాంధీనగర్, వాంబే కాలనీలో మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ పాదయాత్ర

**మంచితనం జర్నలిస్ట్ కుత్బుల్లాపూర్:**
వాటర్ పైప్‌లైన్, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తిజగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని న్యూ రాజీవ్ గాంధీనగర్, వాంబే కాలనీల్లో నెలకొన్న తాగునీటి పైప్‌లైన్, భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్ల సమస్యలను పరిశీలించేందుకు గురువారం మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ గారు స్థానికులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. కాలనీలోని పలు వీధుల్లో పాదయాత్ర చేపట్టిన ఆయన స్థానిక ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాగునీటి పైప్‌లైన్ లీకేజీలు, దెబ్బతిన్న భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, అధ్వాన్నంగా మారిన సీసీ రోడ్ల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వర్షాకాలంలో డ్రైనేజీ నీరు రోడ్లపైకి రావడం, రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడం, ప్రజారోగ్య సమస్యలు తలెత్తే పరిస్థితులు నెలకొన్నాయని వారు వివరించారు. అనంతరం మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ గారు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,





అత్యవసరంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొంటూ, వాటర్ పైప్‌లైన్ మరమ్మతులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ పునరుద్ధరణ, సీసీ రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించి, పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, అవసరమైతే సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిలు యాదవ్, రాకేష్, మురళి, రవి, బాలు నాయక్, ఆంజనేయులు, శ్రీశైలం, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్: గోదావరి, కృష్ణా నదుల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కానీ ప్రాజెక్టులలోని అన్ని పంపలను ఆన్ చేసి, రిజర్వాయర్లను నింపుకోవాలనే సోయి ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఆయన మాట్లాడుతూ.. జూరాల నుం చి కిందున్న అన్ని రిజర్వాయర్లు, అన్ని పంప్ సెట్లు ఆన్ చేసుకోవాలి.. అన్ని రిజర్వాయర్లు నింపుకోవాలి.. తాగు నీటి అవసరాలకు మాత్రమే మేం నీళ్లిస్తాం.. వ్యవసాయానికి నీళ్లివ్వం అనే ధోరణిలో అధికారులు మాట్లాడు తున్నారు. దాదాపు నిన్న 45-50 వేల క్యూసె క్కుల పవర్ జనరేషన్ పేరు మీద నీళ్లు వదు లుతున్నరు.. కానీ ఉన్న రిజర్వాయర్లను నింపాలి పంపులు ఆన్ చేయాలనేది మాత్రం విస్మరించారని అన్నారు.గోదావరి, కృష్ణా నదు ల ఎగువన కురుస్తున్న వర్షాలతో భారీగా వరద వచ్చి చేరుతోంది. కొన్ని పంపులు ఆన్ చేశారు.. మరికొన్ని చేయలేదన్నారు. నీళ్లు వచ్చినప్పుడు ఒడిసి పట్టుకోవాలి కానీ వదలన్నీ బంద్ అయినప్పుడు ఏం చేస్తరని ప్రశ్నించారు. వరదలు వచ్చి జూరాల నిండు తున్నా పంపులు ఆన్ చేయలేదన్నారు. రైతుల ఒతా ధర్నా చేస్తం.. మేమే ఆన్ చేసుకుం టమని ధర్నా చేస్తే నిన్న ఆన్ చేశారు. ఇన్‌ఫ్లో ఎంత ఉందో అవుట్ ఫ్లో కూడా అంతే పవర్ జనరేషన్ పేరు మీద మొత్తం కింది వెళ్లిపో తున్నయన్నారు.ఎల్ నినో దృష్ట్యా గోదావరి, కృష్ణా నదుల నుండి కిందకి వృథాగా పోతున్న ప్రతి చుక్కను ఒడిసి పట్టుకోవాల్సిన అవసరం ఉంది. సరైన సమయంలో స్పందించకపోతే పాలమూరు ఎడారి కాక తప్పదని అధికారులు, ప్రభుత్వానికి హెచ్చరించారు.

# తెలంగాణలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ : రానున్న మరో రెండు రోజుల పాటు తెలంగాణ లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం కేంద్రం వెల్లడించింది. ప్రస్తుతం తీవ్ర వాయుగుండం చత్తీస్‌ఘడ్ మీద కొనసాగు తుందని తెలిపారు. ఈ సందర్భంగా పలు జిల్లాలకు రెడ్, ఆరెంజ్, ఎల్లో అలర్ట్ జారీ చేసింది.ఆదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్,నిర్మల్, మంచిర్యాల, జగిత్యాలలో రెడ్ అలెర్ట్, నిజామాబాద్,కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. సంగారెడ్డి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ ,మల్కాజ్గిరి, హైదరాబాద్,సిద్దిపేట్, హనుమకొండ, జనగాం, వరంగల్,మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. నాలుగు రోజులు క్రితం వరకు 30శాతం మేరా లోటు వర్షపాతం ఉండగా నేడు ప్రస్తుతం రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల తో అధికారులు వెల్లడించారు.



# ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి కొనసాగుతున్న గోదావరి జలాల ఎత్తిపోతలు



ధర్మారం : కాళేశ్వరం ప్రాజెక్టు అనుబంధ లింక్ -2 ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలోని నంది పంప్ హౌస్ ద్వారా గోదావరి జలాల ఎత్తిపోతలు కొనసాగుతున్నాయి. రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బుధవారం మధ్యాహ్నం నుంచి ఇక్కడి పంపు హౌస్ నుంచి నీటి ఎత్తిపోతల ప్రక్రియ మొదలుపెట్టిన విషయం తెలిసిందే.గురువారం కూడా నీటి ఎత్తిపోతలు కొనసా గాయి. 1, 4,5,6 మోటార్ల ద్వారా నీటిని పంపింగ్ చేస్తున్నారు. ఒక్కో మోటార్ ద్వారా 3,150 క్యూసెక్కుల చొప్పున మొత్తం 4 మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేసి నంది రిజర్వాయర్ లోకి ఎత్తి పోస్తున్నారు.అనంతరం అదే పరిమాణంలో నంది రిజర్వాయర్ క్రష్ గేట్ల ద్వారా జలాలు ఏడో ప్యాకేజీ జంట సొరంగాల ద్వారా కరీం నగర్ జిల్లా రామడుగు మండలంలోని లక్ష్మీ పూర్ గాయత్రి పంప్ హౌస్ లోకి వెళుతుంది. ఆ పంప్ హౌస్ లోని నాలుగు బహుబలి మోటార్లను ఆన్ చేసి అక్కడ నుంచి వరద కాలువ ద్వారా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని శ్రీ రాజరాజేశ్వర జలాశయానికి నీటిని తరలిస్తున్నారు.

# యజ్ఞవరాహస్వామి ఆలయ వార్షికోత్సవం



కమాన్ చౌరస్తా: కరీంనగర్ జిల్లా కేంద్రంలోని యజ్ఞవరాహస్వామి క్షేత్ర వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా గురువారం మహాపూర్ణాహుతి కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్యహోమం, సర్వదైవత్య హోమం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య చేపట్టారు. అనంతరం మహాపూర్ణాహుతి, కళావాహనం, నీరాజనం, మహదాశీర్వచనం కార్యక్రమా లను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యజ్ఞవరాహస్వామికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదం, అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు యజ్ఞవరాహ క్షేత్ర అధికారిక వెబ్‌సైట్‌ను అతిథులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో సర్వ వేదిక సంస్థానం ట్రస్ట్ శ్రీభాష్యం వరప్రసాద్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ నోటిఫికేషన్‌పై అభ్యర్థుల ఆగ్రహం



సుమారు 20 వేలకు బదులు కేవలం 7437 పోస్టుల నోటిఫికేషన్ విడుదల చేయడం, వయోపరిమితి 36 సంవత్సరాలు పెంచకపోవడంపై అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు ఆందోళనకు పిలుపు ఇవ్వడంతో పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిన్న 7434 పోలీస్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనిపై తెలంగాణ పోలీస్ నిరుద్యోగ జేఏసీ మండిపడింది. 20 వేల ఖాళీలుంటే తక్కువ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేయడం విడ్డూరంగా ఉందని జేఏసీ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. వయోపరిమితి పెంచకపోవడంతో ఎంతో కష్టపడి ప్రిపేరవుతున్న చాలామంది అభ్యర్థులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. దీంతో ఆందోళనకు పిలుపు ఇవ్వడంతో తెలంగాణ పోలీస్ నిరుద్యోగ జేఏసీ ప్రతినిధులు ఆకాశ్, ఇంద్రా నాయక్, నవీన్ పట్నాయక్, శింబు, భూక్యా కుమార్‌లను పోలీసులు అరెస్ట్ చేసి సరూర్‌నగర్, అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**ఆగస్టు 5న శాంతియుత ర్యాలీ**

రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని కోరుతూ తెలంగాణ నిరుద్యోగుల జేఏసీ ఆగస్టు 5న శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చింది. రాష్ట్రంలోని పోటీపరీక్షలకు ప్రిపేరవుతున్న అభ్యర్థులు, విద్యార్థులు ఈ ర్యాలీని విజయవంతం చేయాలని కోరింది. 20 వేల ఎస్సై, పీసీ నోటిఫికేషన్ విడుదల చేయాలి. ఎస్సైకి 38, పీసీకి 36 సంవత్సరాల వయోపరిమితి పెంచాలి. జీవో నంబర్ 46 రద్దు చేయాలి. రోడుపై పడేసిన టీజీపీఎస్సీ ఓఎంఆర్ షీట్లపై విచారణ చేయాలి. మెగా డీఎస్సీ , గ్రూప్1, 2, 3, 4, విద్యుత్ రంగంలో తదితర ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్లను విడుదల చేయాలి. ఈ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఆచరణలోచేపట్టాలని జేఏసీ వెల్లడించింది.

# సమాజం పోలీసుల సమిష్టి కృషితోనే మానవ అక్రమ రవాణాను అడ్డుకోగలం



హైదరాబాద్: సమాజం, పోలీసుల సమిష్టి కృషితోనే మానవ అక్రమ రవాణాను అడ్డుకోగలమని ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డా. సునీతా కృష్ణన్ అన్నారు. ఐక్యరాజ్య సమితి ప్రకటించిన ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బి.వి.ఆర్.ఆర్. తెలంగాణ పోలీస్ అకాడమీలో గురువారం "మానవ అక్రమ రవాణా సురక్షిత వలస " అనే అంశంపై పద్మశ్రీ డా. సునీతా కృష్ణన్ మాట్లాడారు. ఈ అవగాహన సదస్సులో ప్రసంగించిన ఆమె మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తున్న సంఘటిత నేరమని పేర్కొన్నారు.

మానవ అక్రమ రవాణా ప్రపంచవ్యాప్తంగా అనేది ప్రపంచవ్యాప్తంగా పెరిగిపోతోందని ప్రజ్వల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సునీతా కృష్ణన్ ఆందోళన వ్యక్తం చేశారు. లైంగిక దోపిడి, బాల కార్మికత్వం, బలవంతపు భిక్షాటనం, అవయవాల అక్రమ రవాణా, సైబర్ మోసాలు, నకిలీ విదేశీ ఉద్యోగాల పేరుతో జరిగే అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని సునీతా కృష్ణన్ సూచించారు. సోషల్ మీడియా ద్వారా పిల్లలను లక్ష్యంగా చేసుకునే ఆన్‌లైన్ గ్రూమింగ్, జూూవీ వంటి సైబర్ ముప్పులను వివరించి, బాధితుల రక్షణ, పునరావాసం, సమర్థవంతమైన దర్యాప్తు కోసం సూత్రాలను సమిష్టిగా అమలు చేయాలని సునీత పిలుపునిచ్చారు.

అకాడమీ డైరెక్టర్ అభిలాష్ బిస్త్, ఐపీఎస్ మాట్లాడుతూ.. పోలీసు యూనిఫామ్‌పై ప్రజలకు అపార విశ్వాసం ఉందని, ప్రతి పోలీసు అధికారి ఆ విశ్వాసాన్ని నిజాయితీ, వృత్తి నైపుణ్యం, మానవీయ దృక్పథంతో నిలబెట్టాలని అన్నారు. మానవ అక్రమ రవాణాను ఆధునిక బానిసత్వంగా అభివర్ణిస్తూ, బాధితుల పట్ల సానుభూతితో వ్యవహరించడం, సమన్వయంతో పనిచేయడం, సోషల్ మీడియా వినియోగంలో బాధ్యతతో పాటు వ్యక్తిగత గోప్యతను కాపాడుకోవడం అత్యంత అవ సరమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా సునీతా కృష్ణన్‌ను అకాడమీ డైరెక్టర్ జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డిప్యూటీ డైరెక్టర్ జీ కవిత, అసిస్టెంట్ డైరెక్టర్ వేమా శ్రీనివాసరెడ్డి, ఇతర అధికారులు, ప్రొబేషనరీ డీఎస్పీలు, ట్రైనీ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) సవరణ బిల్లుకు బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతు



హైదరాబాద్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ) సవరణ బిల్లు 2026కు తమ పార్టీ సంపూర్ణంగా మద్దతు తెలుపుతుదని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. రాజ్యసభలో యాంటీ పేపర్ లీక్ బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడిన వద్దిరాజు నీట్ పరీక్ష రద్దుతో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థులకు బీఆర్ఎస్ నివాళులు అర్పిస్తోందని చెప్పారు. నీట్ మృతుల కుటుంబాలకు వెంటనే తగిన నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.ఒక పరీక్ష అనేది ఒక ప్రశ్నాపత్రం మాత్రమే కాదని, అది ఒక విద్యార్థి జీవిత లక్ష్యం అని, ఒక కుటుంబం ఎన్నో సంవత్సరాలుగా పడిన కష్టమని, ఒక తల్లి కన్నీరు, ఒక తండ్రి చెమట, ఒక యువకుడి భవిష్యత్తు అని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. అలాంటి పరీక్షల్లో ప్రశ్నాపత్రాలు లీక్ కావడం, అక్రమాలు జరగడం వంటివి చట్టాన్ని ఉల్లంఘించడం మాత్రమే కాదని, దేశ యువత నమ్మకాన్ని దెబ్బతీయడమని ఆయన వ్యాఖ్యానించారు. నీట్ లీకేజి తర్వాత 20 మందికి పైగా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎంపీ రవిచంద్ర ఆవేదన వెలిబుచ్చారు.

ప్రజా పరీక్షలు (అక్రమ మార్గాల నివారణ)సవరణ -2026 బిల్లుపై గురువారం రాజ్యసభలో జరిగిన చర్చ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకున్న విద్యార్థుల కుటుంబ సభ్యుల శోకం అందరి హృదయాలను కలచి వేసిందన్నారు. అమరులైన విద్యార్థులకు తమ పార్టీ బీఆర్ఎస్ ఘనంగా నివాళులర్పిస్తోందని, ఆత్మహత్య చేసుకున్న కుటుంబాలకు తగిన నష్ట పరిహారంతో పాటు ఉద్యోగాలివ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు, యువత ఆకాంక్షల కనుగుణంగా స్పందించే పార్టీ బీఆర్ఎస్ అని, నీట్ లీకేజికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమానికి తాము సంఘీభావం ప్రకటించామని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన పుట్టిన రోజు వేడుకలను కూడా రద్దు చేసుకుని జూలై 24వ తేదీన హైదరాబాద్ లో విద్యార్థులతో కలిసి నిరసన దీక్షలో పాల్గొన్నారని ఎంపీ వెల్లడించారు. ఛలో పార్లమెంట్ సందర్భంగా విద్యార్థులు, యువతపై పోలీసుల లాఠీఛార్జికి వ్యతిరేకంగా కేటీఆర్ విద్యార్థులతో కలిసి గళమెత్తారని సభకు నివేదించారు వద్దిరాజు. పోలీసుల లాఠీచార్జ్, భాష్పవాయువు ప్రయోగంలో గాయపడిన వారి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని , విద్యార్థులపై పెల్లెట్స్‌తో కాల్పులు జరిపిన ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎంపీ రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఎంపీ కోరారు.

నీట్ ఆందోళనలు విరమించేందుకు సీజేపీ, విద్యార్థులు లేవనెత్తిన డిమాండ్లకు అంగీకరించిన ప్రభుత్వం .. వాటిని చిత్తశుద్ధితో అమలు చేయాలని వద్దిరాజు సూచించారు. కొన్నేళ్లుగా దేశవ్యాప్తంగా ఎన్నో నియామక పరీక్షలు, ప్రవేశ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకేజీలు జరిగాయని, లక్షలాది మంది విద్యా ర్థులు పరీక్షలు రాసినా, కొద్దిమంది అక్రమా లకు పాల్పడిన కారణంగా మళ్లీ రాయాల్సిన పరిస్థితి రావడం శోచనీయమని ఆయన అన్నారు. విద్యార్థుల సమయంతో పాటు మానసిక స్థైర్యం దెబ్బతినడమే కాకుండా వారి కుటుంబాలకు ఆర్థిక భారం పెరుగుతు ందని ఎంపీ రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశా రు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం 2024 చట్టాన్ని మరింత బలోపేతం చేయడానికి ఈ సవరణ బిల్లును తీసుకురావడాన్ని ఆయన స్వాగ తించారు.

# మేడిగడ్డ బరాజ్‌కు పోటెత్తుతున్న వరద 85 గేట్లు ఎత్తివేత



జయశంకర్ భూపాలపల్లి : జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్ కివరద ప్రవాహంపోటెత్తుతుంది. గురువారం బ్యారేజ్ వద్ద 81,060 క్యూసెక్కుల వరద ప్రవాహం రాగా బ్యారేజ్‌లోని 85 గేట్లు ఎత్తి అంతే మొత్తంలో వరదనీటిని భారీ నీటిపారుదల శాఖ అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు.గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకారణంగా బ్యారేజీకి వరద ప్రవాహం మరింత పెరుగుతుందని, లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అవసరమైతే బయటకు రావొద్దని హెచ్చరించారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్
MANCHITANAM JOURNALIST DAILY
దినపత్రిక

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు భారీ నిధులు మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్లకు భారీ నిధులు విడుదల చేయగా.. 62 లక్షల మందికి లబ్ధి చేకూరనున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. అమరావతిలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆగస్టుకు సంబంధించి 62,07,573 మంది లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందించనున్నట్లు వెల్లడించారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాల్లో ఒకరోజు ముందుగానే పెన్షన్ల పంపిణీ చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలో 11,98,044 మంది లబ్ధిదారులకు గురువారమే రూ.514.42 కోట్ల పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.రాష్ట్రంలో మిగిలిన జిల్లాల్లో ఆగస్టు 1న రూ.2,198.31 కోట్లను పంపిణీ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ విడతలో 50,09,529 మంది లబ్ధిదారులకు పెన్షన్లు అందనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటివరకూ పెన్షన్ల కోసం రూ.70,907.41 కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడించారు. ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారులకు పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు.

# పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ మంత్రి అనిత



**అమరావతి:** మాజీ మంత్రి సిదిరి అప్పలరాజుకు పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోందని ఏపీ హోంమంత్రి అనిత మండిపడ్డారు. గురువారం రాజధాని అమరావతిలో ఆమె మాట్లాడుతూ.. పరామర్శ పేరుతో గొడ్డలి పార్టీ డ్రామాలు ఆడుతోందని విమర్శించారు. జైలు నిబంధనలు వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌రెడ్డికి తెలుసునని పేర్కొన్నారు. కానీ కావాలనే ములాఖత్ సమయం పూర్తయ్యాక జైలు వద్దకు ఆయన వెళ్లారని ఆరోపించారు. విశాఖపట్నం నుంచి శ్రీకాకుళానికి బల ప్రదర్శన చేసుకుంటూ వైసీపీ అధినేత వెళ్లారని వివరించారు. అయితే జగన్ పర్యటనలో పోలీసులు ఎవరినీ ఇబ్బంది పెట్టలేదని గుర్తు చేశారు. మహిళా ఎస్ఐ పట్ల వైసీపీ నేతలు దురుసుగా ప్రవర్తించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా ఎస్ఐపై దురుసుగా ప్రవర్తించినవారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు.అప్పలరాజు కుమారుడు తప్పు చేసినందుకే కేసు పెట్టారని హోం మంత్రి అనిత గుర్తు చేశారు. ఆసుపత్రిలో ఉన్న తన చెల్లిని పరామర్శించడానికి సమయం ఉండదు కానీ.. హిట్ అండ్ రన్ కేసును తారుమారు చేసేందుకు ప్రయత్నించిన మాజీ మంత్రిని పరామర్శించడానికి మాత్రం సమయం ఉంటుందని ఎద్దేవా చేశారు. వక్ర బుద్ధి..
డైవర్షన్ పాలిటిక్స్ చేయడం కోసమే వైఎస్ జగన్ ఇదంతా చేశారని వ్యంగ్యంగా అన్నారు హోం మంత్రి అనిత.

# సీదిరి అప్పలరాజుతో జగన్ ములాఖత్ నిరాకరణ




**శ్రీకాకుళం:** వైసీపీ నేత, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజుతో వైఎస్ జగన్ ములాఖత్‌కు జైలు అధికారులు అనుమతి నిరాకరించారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత జైలు వద్దకు చేరుకోవడంతో, జైలు నిబంధనల ప్రకారం అధికారులు అనుమతి ఇవ్వలేదు.సాయంత్రం 5 గంటల తర్వాత సీదిరి అప్పలరాజును కలిసేందుకు వైసీపీ నేతలు అనుమతి కోరారు. ఈ విషయంపై జైలర్.. ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరపగా, జైలు నిబంధనల ప్రకారమే వ్యవహరించాలని అధికారులు స్పష్టం చేశారు. సాయంత్రం 5 గంటలలోపే ములాఖత్‌కు అనుమతి ఉంటుందని తెలిపారు. దీంతో జగన్--అప్పలరాజు ములాఖత్‌కు అనుమతి లభించలేదు. కాగా, సీదిరి అప్పలరాజును శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ పోలీసులు 2026 జులై 22 సాయంత్రం అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

రోడ్డు ప్రమాదంలో తన కుమారుడి ప్రమేయాన్ని కప్పిపుచ్చడానికి, సాక్ష్యాలను తారుమారు చేసేందుకు కుట్ర పన్నారన్న ఆరోపణలతో ఆయన్ను ఈ కేసులో నిందితుడిగా చేర్చి అదుపులోకి తీసుకున్నారు.

# ఏపీ లిక్కర్ స్కామ్ కేసు నిందితుడికి సుప్రీంకోర్టులో చుక్కెదురు




**ఢిల్లీ:** ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులోని ప్రధాన నిందితుల్లో ఒకరైన ఏ9 ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డికి బెయిల్ ఇచ్చేందుకు అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు నిరాకరించింది. వెంటనే దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోవాలని ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసులోని ఇతర నిందితులకు ఇచ్చిన సడలింపులు లేదా ఉత్తర్వులను కిరణ్ కుమార్ రెడ్డికి వర్తింపజేయలేమని ధర్మాసనం తేల్చిచెప్పింది. మద్యం కుంభకోణంలో వచ్చిన నిధులను, నగదును వేర్వేరు మార్గాలకు చేర్చడంలో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి అత్యంత కీలక పాత్ర పోషించారని పోలీసుల విచారణలో తేలింది. అందుకే ఈ కేసులో ఆయన పాత్ర ఇతర నిందితుల కంటే భిన్నమైనదని, సమాజంపై ప్రభావం చూపేంత తీవ్రమైనదని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో నిజాలను బయటకు తీసేందుకు అతడిని కస్టడీలోకి తీసుకుని విచారించాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం అభిప్రాయపడింది. ముందుగా దర్యాప్తు సంస్థల ముందు లొంగిపోయి కస్టోడియల్ విచారణకు పూర్తిగా సహకరించాల్సిందేనని సూచించింది. లొంగిపోయిన తర్వాతే చట్టప్రకారం కింది కోర్టులో రెగ్యులర్ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేసింది. అంతేకాకుండా, ఆయన పెట్టుకునే రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌ను కూడా చట్టబద్ధంగా వ్యతిరేకించే హక్కు దర్యాప్తు సంస్థలకు ఉంటుందని కోర్టు వ్యాఖ్యానించింది.

సుప్రీంకోర్టు ముందస్తు బెయిల్‌ను నిరాకరించడంతో ఈశ్వర్ కిరణ్ కుమార్ రెడ్డి అరెస్ట్‌కు లేదా లొంగుబాటుకు మార్గం సుగమమైంది.

# పెద్దపులి సంచారం

## ఏజెన్సీ ప్రాంతంలో హై అలర్ట్




**తూర్పు గోదావరి:** జిల్లాలో పెద్దపులి సంచారం తీవ్ర కలకలం రేపింది. దీంతో ఏజెన్సీ ప్రాంతంలో అటవీశాఖ అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. పెద్దపులి తూర్పు గోదావరి నుంచి ఏలూరు జిల్లా ఏజెన్సీ ప్రాంతానికి చేరుకోవడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. గోపాలపురం మండలం నుంచి కొయ్యలగూడెం మండలం పరిధిలోని మంగపతిదేవిపేట, మెత్తప్పగూడెం అటవీ ప్రాంతాల్లో పులి సంచరిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేడియో కాలర్ సిగ్నల్స్ ఆధారంగా పులి కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తున్న అధికారులు, దాని జాడ కోసం ప్రత్యేక బృందాలతో అటవీ ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు.రేడియో కాలర్ సిగ్నల్ ప్రకారం.. పులి కేవలం 100 మీటర్ల పరిధిలోనే ఉన్నట్లు గుర్తించినప్పటికీ, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది. వర్షం తగ్గిన వెంటనే పులి సంచారాన్ని మరింత స్పష్టంగా ట్రాక్ చేసేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు.

పులి సంచారం నేపథ్య ంలో ఏజెన్సీ పరిసర గ్రామాల ప్రజలను అట వీ శాఖ అప్రమత్తం చేసింది. ప్రజలు ఒంటరిగా అటవీ ప్రాంతాల్లోకి వెళ్లవద్దని, ముఖ్యంగా రాత్రి వేళల్లో మరింత జాగ్రత్తగా ఉండా లని సూచించారు. పొలాల్లో ఉన్న పశువులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, పులి కనిపించినా లేదా దాని అడుగుజాడలు గుర్తించినా వెంటనే అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# జైలులో ఉన్న సీదిరి అప్పలరాజును కలిసేందుకు వచ్చిన జగన్‌కు నిరాశ



**అమరావతి :** ఏపీలోని శ్రీకాకుళం జైలు లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శి ంచేందుకు వచ్చిన వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు నిరాశే ఎదురయ్యింది . జైలులో అప్పలరాజును కలిసేందుకు సాయంత్రం 5 గంటల లోగా రావాల్సి ఉండగా సమయం మించిపోవడంతో నిబంధనల ప్రకారం ములాకాత్ రద్దయ్యింది. దీంతో జగన్ జైలు బయటే సీదిరి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు.విమానంలో విజయవాడ నుంచి విశాఖకు చేరుకున్న జగన్ కారులో శ్రీకాకు ళం జిల్లాకు బయలు దేరారు. దాదాపు నాలు గు గంటలకు పైగా దారిపొడవునా ప్రజలు స్వాగతం పలికారు.

పలు చోట్ల కాన్వాయ్ దిగి ప్రజల తో ముచ్చటించారు. దీంతో జైలు కు ఆలస్యం గా చేరుకున్నారు.

# కక్షసాధింపు రాజకీయాలు చేస్తున్న చంద్రబాబు వైఎస్ జగన్ మండిపాటు



**అమరావతి :** ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుష్ట సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ఆరోపించారు. కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతూ వైసీపీ నాయకులను జైలు పాలు చేస్తున్నారని విమర్శించారు.
శ్రీకాకుళం జిల్లా అంపోలు జైలులో రిమాండ్‌లో ఉన్న మాజీ మంత్రి సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు రాగా సమయం మించిపోవడంతో జైలు అధికారులు ములాఖత్‌ను రద్దు చేశారు. అనంతరం జైలు బయట సీదిరి కుటుంబ సభ్యులను పరామర్శించి మీడియాతో మాట్లాడారు. సీదిరి అప్పలరాజు కుమారుడు తెలిసి, తెలియక చేసిన ప్రమాదంలో గొర్రెల కాపరి మృతి చెందితే దాన్ని రాజకీయం కోసం వాడుకుంటూ మాజీ మంత్రిని కుట్రపూరితంగా కేసులు పెట్టి జైలులో వేశారని మండిపడ్డారు.

ప్రమాదానికి కారణమైన చిన్నపిల్లాడి జీవితాన్ని నాశనం చేస్తారా అంటూ చంద్రబాబును ప్రశ్నించారు. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా రోడ్డు ప్రమాదం చేయరని అన్నారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఇద్దరు టీడీపీ నాయకుల రోడ్డు ప్రమాదంలో ఇద్దరు చనిపోతే వారిపై ఎందుకు కేసులు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. వారి కో న్యాయం. మరొకరికి మరో న్యాయమా అంటూ నిలదీశారు. ప్రభుత్వం లోని నాయకులు, కొంతమంది పోలీసులు మాఫియా నడిపిస్తున్నారని ఆరోపించారు.

# ఆ కసితోనే జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం మంత్రి నారా లోకేశ్



**కర్నూలు:** రాష్ట్ర విభజన సమయంలో రాజధాని ఎక్కడో చెప్పకుండా మనల్ని గెంటేశారని ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఆ కసితోనే రాష్ట్రంలో అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. గురువారం కర్నూలులో మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ.. ఏపీకి పరిశ్రమలు వస్తున్నాయని అంటే అందులో ఆ శాఖ మంత్రి టీజీ భరత్ కృషి ఎంతో ఉందని తెలిపారు. ఓ పట్టుదలతో తామంతా పనిచేస్తున్నామని అన్నారు. రిలయన్స్, ఫార్మాతోపాటు ఇతర పరిశ్రమలు కర్నూలు జిల్లాకు వస్తున్నాయని ఆయన వివరించారు.పట్టుదలతోపాటు క్రమశిక్షణతో పనిచేయాలని ఈ సందర్భంగా యువతకు మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ మూడు నెలల్లో (90 రోజుల్లో) వస్తుందని ప్రకటించారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్రలో తనను పత్తికొండలో పోలీసుల ద్వారా అడ్డుకునే ప్రయత్నం చేశారని.. కానీ ప్రజలు, కార్యకర్తలు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు.యువగళంలో ఇచ్చిన మాట ప్రకారం..

20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని భారీగా పరిశ్రమలు తీసుకొస్తు న్నామని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సోలార్ ప్రాజెక్టులు వస్తుంటే రైతులను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని వైసీపీ నేతల తీరుపై మండిపడ్డారు. కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక యూనిట్‌పై రూ. 13 పైసలు తగ్గించామన్నారు. విద్యుత్ ఉత్ప త్తిలో ఆంధ్రప్రదేశ్‌ను మొదటి స్థానంలో ఉం చాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
శుక్రవారం, జూలై 31 2026



# పాక్ ఆక్రమిత కశ్మీర్ మాత్రమే ఉన్నది

## న్యూయార్క్ టైమ్స్ కథనంపై భారత్ ఆగ్రహం

**పాకిస్థాన్:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ లో జరుగుతున్న ఘర్షణలను ప్రస్తావిస్తూ అమెరికా మీడియా సంస్థ 'న్యూయార్క్ టైమ్స్' రాసిన కథనం వివాదానికి దారితీసింది. 'స్థానిక ఎన్నికలు ప్రారంభం కాగానే పాకిస్థాన్ కశ్మీర్‌లో ఘర్షణలు చెలరేగాయి' అంటూ ఆ కథనానికి శీర్షిక పెట్టింది. దీనిపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయంతీవ్రంగా స్పందించింది. ఆ కథనంలో పాకిస్థాన్ కశ్మీర్ అనే ప్రస్తావనను తీవ్రంగా ఖండించింది.'అది తప్పుదోవ పట్టించే శీర్షిక. పాకిస్థాన్ కశ్మీర్ అంటూ ఏదీ లేదు. పాక్ ఆక్రమిత కశ్మీర్ మాత్రమే. కేంద్ర పాలిత ప్రాంతాలైన జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ఎల్లప్పుడూ భారత్‌లో అంతర్భాగమే. వీటిలోని కొన్ని భాగాలను పాకిస్థాన్ (ఖుఎఅఖుఅ) చట్టవిరుద్ధంగా ఆక్రమించింది. ఇప్పుడు అక్కడి ప్రజలపై హింసకు పాల్పడుతోంది' అని భారత ఎంబసీ మండిపడింది. పాక్ ఆక్రమిత



కశ్మీర్‌లో నిర్వహిస్తోన్న ఎన్నికల సందర్భంగా నిరసనకారులు, భద్రతాదళాల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ఆందోళనకారులపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో..

ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం ఈ ప్రాంతంలో పలు ఆంక్షలు అమల్లో ఉన్నాయి. ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు చేయడాన్ని నిషేధించారు. మరోవైపు ఆందోళనల్లో చనిపోయిన తమ వారి మృతదేహాలను భద్రతాదళాలు ఇవ్వడంలేదని పలు కుటుంబాలు ఆరోపిస్తున్నాయి. పెరుగుతున్న ఖర్చులు, పాలనాపరమైన సమస్యలు, రాజకీయ వివక్ష వంటి అంశాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఈ నిరసనలకు జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ నాయకత్వం వహిస్తున్నది.కాగా పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లో శాసనసభ ఎన్నికలు నిర్వహించడంపై భారత్ స్పందించిన సంగతి తెలిసిందే. ఆ ప్రాంతంలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చుకునేందుకు పాకిస్థాన్ చేస్తున్న కపట ప్రయత్నాల్లో అవి భాగమని దాయాదిని దుయ్యబట్టింది.

## ప్రధాని హోంమంత్రి మౌనం వీడాలి లేదంటే

### విద్యార్థులు మళ్లీ గుణపాఠం చెబుతారు మల్లిఖార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ:** రాజ్యసభలో విపక్ష నేత మల్లిఖార్జున్ ఖర్గే ఇవాళ కేంద్రంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. ఇటీవల జరిగిన విద్యార్థుల నిరసనను ఉద్దేశిస్తూ.. పోలీసుల చర్యలపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా మౌనాన్ని వీడాలని, లేదంటే మళ్లీ విద్యార్థులు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. పోలీసుల లాఠీఛార్జ్ పట్ల ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. రాజ్యసభలో చర్చలో పాల్గొన్న ఖర్గే మాట్లాడుతూ.. నిరసనకారులపై దాడి పట్ల ప్రభుత్వం మౌనంగా ఉందని, దీనిపై విద్యార్థులు నిరాశతో ఉన్నారన్నారు. ఒకవేళ వాళ్ల డిమాండ్లను పట్టించుకోకపోతే, వాళ్లు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళన చేపట్టనున్నట్లు ఖర్గే తన వార్నింగ్‌లో తెలిపారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా విద్యార్థుల నిరసనలపై మౌనంగా ఉన్నారని, ఒకవేళ వాళ్లు మాట్లాడకుంటే, వారికి విద్యార్థులు గుణపాఠం చెబుతా రన్నారు.విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా బాధ్యుడు అని, ఈ అంశంలో ఆయన తప్పించుకోలేరన్నారు. విద్యార్థులపై జరిగిన లాఠీఛార్జ్‌కు ప్రభుత్వం కారణం వెల్లడించాలన్నారు. లాఠీఛార్జ్‌కు కోసం ఎవరు ఆదేశించారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీ పోలీసులు, సీఆర్పీఎఫ్.. కేంద్ర హోంశాఖ పరిధిలోకి వస్తాయన్నారు. హోంశాఖ అప్రూవల్ లేకుండా ఇదంతా జరగదన్నారు. పోలీసుల చర్యలపై అమిత్ షా స్టేట్మెంట్ ఇవ్వాలని ఖర్గే డిమాండ్ చేశారు.బీజేపీ రాకీయాల వల్లే దేశంలో లీకులు, నిరసనలు, లాఠీఛార్జ్‌లు జరుగుతున్నట్లు ఆరోపించారు. చిల్లర రాజకీయాల్లో జోక్యం చేసుకోకుంటే ఇవన్నీ జరిగేవి కావు అని ఖర్గే అన్నారు. నిరసనకారులకు జరిగిన ప్రతి గాయానికి ప్రభుత్వానిదే బాధ్యత అన్నారు. పేపర్ లీకేజీ నిరోధక బిల్లును గతంలో ఎందుకు ప్రవేశపెట్టలేదని ఆయన ప్రశ్నించారు. కేంద్ర సర్కారు రాజకీయాల్లో నిమగ్నమైందని, కానీ పిల్లల భవిష్యత్తును విస్మరించిందన్నారు. నిరసనలను నియంత్రించేందుకు బిల్లు తెచ్చారు, కానీ విద్యా వ్యవస్థలో సంస్కరణల కోసం కాదన్నారు.కేంద్ర ప్రభుత్వం నిర్దేశిత సమయం ప్రకారం నిర్వహించే వార్షిక పరీక్షల క్యాలెండర్‌ను రిలీజ్ చేయాలని కోరారు. విద్యా సంస్థలకు ఆర్ఎస్ఎస్ వ్యక్తులు నేతృత్వం వహిస్తున్నారని, వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. ఆ వ్యాఖ్యలను ట్రెజరీ సభ్యులు ఖండించారు. దీంతో సభలో కాసేపు గందరగోళం నెలకొన్నది. మనుస్మృతిపై ఖర్గే చేసిన వ్యాఖ్యలను రాజ్యసభ రికార్డుల నుంచి తొలగించాలని సభాపక్ష నేత జేపీ నడ్డా కోరారు. ఖాళీ టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఖర్గే డిమాండ్ చేశారు.

## రాజ్యసభలో యాంటీ పేపర్ లీక్ బిల్లు

### ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్



**న్యూఢిల్లీ:** లోక్‌సభలో బుధవారం ఆమోదం పొందిన యాంటీ పేపర్ లీక్ బిల్లును కేంద్రం రాజ్యసభ ముందుకు తీసుకొచ్చింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఈ బిల్లును గురువారం రాజ్యసభలో ప్రవేశపెట్టారు. లోక్‌సభలో ఆమోదం పొందిన మరుసటి రోజే రాజ్యసభకు ఈ బిల్లు రావడం విశేషం. విద్యార్థులు, యువత సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది అనేందుకు ఈ బిల్లే నిదర్శనం అని మంత్రి జితేంద్ర సింగ్ పునర ుద్ఘాటించారు. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌పెయిర్ మీన్స్) అమెండ్‌మెంట్ బిల్, 2026 (యాంటీ పేపర్ లీక్ లా) పేరుతో ఈ బిల్లును కేంద్రం రూపొందించింది. ఈ బిల్లుపై లోక్‌సభలో రెండురోజులపాటు దాదాపు 10 గంటలకుపైగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా ప్రతిపక్షాలు నిరసనలు, ఆందోళనలు చేసినప్పటికీ బిల్లు ఆమోదం పొందిందన్నారు. అలాంటి బిల్లును సీనియర్లు, మేధావులు ఉన్న పెద్దల సభకు తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాల్ని ఉన్నతంగా కాపాడేందుకే, వారి సంక్షేమానికే తమ ప్రభుత్వం తీసుకొచ్చిన బిల్లు ఇదని జితేంద్ర సింగ్ అన్నారు. ఈ ప్రతిపాదిత బిల్లుపై చర్చించాలని ఆయన రాజ్యసభ సభ్యులను కోరారు. పేపర్ల లీకులను తమ ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తుందని, వీటిని సహించేది లేదన్నారు. విద్యార్థులు, యువత భవిష్యత్తును ప్రమాదంలో పడేయబోమన్నారు. ఈ బిల్లును రూపొందించేందుకు ప్రధాని ఏమాత్రం ఆలస్యం చేయలేదని మంత్రి స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి పారదర్శకత కోసమే ఈ బిల్లు తెచ్చామన్నారు. ప్రతిపక్షాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసమే ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నాయని ఆరోపించారు. దేశంలో నాలుగు ప్రధానమైన నియామక, పరీక్షల నిర్వహణ సంస్థలు ఉన్నాయని వివరించారు. అవి యూపీఎస్సీ, ఆర్ఆర్బీ, ఐబీపీఎస్, ఎన్టీయే అని చెప్పారు.ఎన్టీయేను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కాంగ్రెస్ హయాంలో 1992లో వచ్చింద న్నారు. ఆ తర్వాత దీని ఏర్పాటును పలు కమిటీలు సమర్థించగా, చివరకు 2010లో ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ అంశంలో మిగిలిపోయిన పనుల్ని పూర్తి చేస్తున్నందుకు ప్రతిపక్షం తమను అభినందిస్తుందని భావిస్తున్నట్లు మంత్రి అన్నారు. ఈ సవరణ బిల్లు ప్రకారం పరీక్షా పత్రాల లీకేజీకి పాల్పడితే పదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల వరకు జరిమానా విధిస్తారు.

## ఎన్నికల్లో గెలువని వ్యక్తిని ఇంకెంతకాలం మంత్రిగా

### కొనసాగిస్తారు బిహార్ సర్కారుకు సుప్రీంకోర్టు ప్రశ్న



**న్యూఢిల్లీ:** ఎన్నికల్లో గెలువని వ్యక్తిని ఇంకెంతకాలం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఆ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దీపక్ ప్రకాశ్‌ను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసింది. ఆరు నెలల గడువు ముగిసిన తర్వాత కూడా ఆ పదవిలో కొనసాగించడంపై సమాధానం చెప్పాలని సమ్రాట్ చౌధరీ ప్రభుత్వాన్ని కోర్టు ఆదేశించింది.సాధారణంగా ఎన్నికల్లో గెలువని వ్యక్తులు రాష్ట్ర మంత్రులుగా నియమితులైతే.. వారు ఆరునెలల్లోగా ఏదో ఒక నియోజకవర్గం నుంచి గెలువాల్సి ఉంటుంది. లేదా శాసనమండలి సభ్యుడిగానైనా ఎన్నిక కావాలి. కానీ దీపక్ ప్రకాశ్ 2025 నవంబర్‌లో పంచాయతీ రాజ్ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తొలుత ఏప్రిల్ 25, 2026 వరకు మంత్రిగా కొనసాగారు. అప్పుడు నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడంతో క్యాబినెట్ మొత్తం రద్దయ్యింది.తర్వాత సమ్రాట్ చౌధరీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణం చేయగా.. దీపక్ మళ్లీ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మధ్యలో 22 రోజులు ఏ పదవిలో లేరు. అంటే నిరవధి, కంగా ఆరు నెలలపాటు దీపక్ మంత్రిత్వ బాధ్యతల్లో లేనట్లయ్యింది. సాధారణంగా ఆరు నెలల్లోపు శాసనసభకు ఎన్నిక కాకపోతే మంత్రి పదవిని కోల్పోతారు. కానీ ఇక్కడ ఒకే మంత్రి విషయంలో ఆరు నెలల గడువును రెండుసార్లు వినియోగించడం ఇప్పుడు వివాదాస్పదమవుతోంది.దీపక్ ఎన్నికల్లో గెలువకపోయినా ఆయనను రెండోసారి మంత్రిగా నియమించడాన్ని వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇది రాజ్యంగాన్ని మోసం చేయడమే అవుతుందని, మంత్రి పదవి కేటాయింపు చెల్లనిదిగా ప్రకటించాలని పిటి షనర్ కోరారు. ఈ పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇది చట్టాన్ని ప్రశ్నించడమే అవుతుందని, ఎన్నిక కాకుండా ఒక మంత్రిని ఆరునెలలకు పైగా ఎలా కొనసాగిస్తున్నారనే దానిపై సమాధానం ఇవ్వాలని అత్యున్నత న్యాయస్థానం బిహార్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. అలాగే తదుపరి విచారణను ఆగస్టు 4వ తేదీకి వాయిదావేసింది.ఇదిలావుంటే ప్రమాణస్వీకారం సమయంలో కూడా దీపక్ వార్తల్లో నిలిచారు. ప్రముఖ రాజకీయ నాయకులంతా కుర్తా, పైజామా, ధోవతీలతో రాగా.. దీపక్ మాత్రం చాలా డిఫరెంట్‌లుక్‌లో కనిపించి అప్పట్లో అందరి దృష్టిని ఆకర్షించారు. క్యాజువల్ షర్ట్, ప్యాంట్ ధరించిన ఆయన.. అదే వేదికపై ఉన్న ప్రధాని మోదీని కలిశారు.

రాష్ట్రీయ లోక్ మోర్చా చీఫ్ ఉపేంద్ర కుశ్వాహా కుమారుడే ఈ దీపక్. ఆయన తల్లి ప్రస్తుతం ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు.

## ప్రియుడితో పారిపోయిన భార్య

### అతడితో వివాహం జరిపించిన భర్త



**లక్నో:** ఒక వివాహిత మహిళ తన ప్రియుడితో కలిసి పారిపోయింది. భార్య కోసం భర్త వెతకగా, ప్రియుడితో కలిసి ఉన్న ఆమె కనిపించింది. అయితే ఇంటికి తిరిగి వచ్చేందుకు భార్య నిరాకరించింది. ఈ నేపథ్యంలో ప్రియుడితో ఆమె పెళ్లిని భర్త జరిపించాడు. ఉత్తర ప్రదేశ్‌లోని చందౌలీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. చందౌలీకి చెందిన జీవనాథ్ రాజ్‌భర్, ఢిల్లీలో వెల్డర్‌గా పనిచేస్తున్నాడు. అతడి భార్య అయిన 45 ఏళ్ల సరిత ముగ్గురు పిల్లలతో కలిసి చందౌలీలో నివసిస్తున్నది.కాగా, ఒక ప్రయాణంలో రైలులో వేరుశనగలు అమ్ముకునే అజయ్‌తో సరితకు పరిచయం ఏర్పడింది. భర్త ఇంటికి దూరంగా ఉండటంతో వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో ముగ్గురు పిల్లలను వదిలేసిన సరిత, తన వయసులో సగం వయసు చిన్నవాడైన అజయ్‌తో కలిసి పారిపోయింది.మరోవైపు ఈ విషయం తెలుసుకున్న జీవనాథ్ గత నాలుగు నెలలుగా భార్య సరిత కోసం అన్నిచోట్ల వెతికాడు. చివరకు స్థానిక రైల్వే స్టేషన్‌లో అనుకోకుండా సరిత, అజయ్ అతడికి ఎదురుపడ్డారు. ఇంటికి తిరిగి రావాలని భార్యను అతడు ఎంత బతిమాలినా ఫలితం లేకపోయింది. ప్రియుడు అజయ్‌తోనే తన జీవితం గడుపుతానని ఆమె మొండిగా చెప్పింది.దీంతో చేసేదేమీ లేక భార్య, ఆమె ప్రియుడికి పెళ్లి జరిపించాలని భర్త జీవనాథ్ నిర్ణయించాడు. వారిద్దరిని మ్యారేజ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి తీసుకెళ్లాడు. తన సమక్షంలోనే సరిత, అజయ్‌కు వివాహాన్ని జరిపించాడు. 'ఆమె నాతో కలిసి జీవించాలని నేను కోరుకుంటున్నా. కానీ ఆమెకు ఇష్టం లేకపోతే మనం చేయగలిగింది ఏమీ లేదు' అని జీవనాథ్ అన్నాడు.అయితే తమ వివాహం విచ్ఛిన్నం కావడానికి భర్త జీవనాథ్ కారణమని సరిత ఆరోపించింది. ఇంటి ఖర్చులకు తగినంత డబ్బు పంపించకపోవడంతో తామిద్దరి మధ్య తరచుగా గొడవలు జరిగేవని ఆమె చెప్పింది.

## ఆరేళ్ల విరామం మళ్లీ మొదలు కాబోతున్న

### భారత్-చైనా బహిరంగ వాణిజ్యం




**సిక్కిం:** సిక్కిం లోని నాథులా పాస్ ద్వారా సాగే భారత్-చైనా బహిరంగ వాణిజ్యం మళ్లీ మొదలు కాబోతున్నది. ఆరేళ్ల విరామం అనంతరం ఆగస్టు 1 నుంచి తిరిగి వ్యాపారం ప్రారంభం కానున్నది. కొవిడ్-19 మహమ్మారి కారణంగా 2020 లో ఈ వాణిజ్య మార్గాన్ని మూసివేశారు. తర్వాత భారత్, చైనాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల కారణంగా దాని పునరుద్ధరణలో ప్రతిష్టంభన తలెత్తింది. అయితే ఇరుదేశాల మధ్య సంబంధాలు సాధారణీకరణ దిశగా సాగుతున్న నేపథ్యంలో ఈ వాణిజ్య మార్గం మళ్లీ తెరుచుకోబోతు న్నది.పురాతన కాలం నుంచీ ప్రపంచ ప్రధాన వాణిజ్య మార్గంగా నిలిచిన సిల్క్ రూట్‌లో భాగమైన నాథులా కనుమ ను 1962లో భారత్-చైనా యుద్ధం అనంతరం మూసివేశారు. 2006లో పునఃప్రారంభించారు. ప్రస్తుతం దీన్ని తిరిగి ప్రారంభిస్తుండటం సిక్కింకు చెందిన వందల మంది స్థానిక వ్యాపారులకు, రవాణా సదుపాయాల నిర్వాహకులకు, అనుబంధ వ్యాపార కార్యకలాపాలకు ఎంతో మేలు చేయనుంది.

కాగా, నాథులా కనుమ తూర్పు సిక్కింలో 14,140 అడుగుల ఎత్తులో ఉంది. ప్రపంచంలోని అత్యంత ఎత్తయిన కనుమల్లో ఒకటిగా ఇది పేరుగాంచింది. పాత కాలంలో ప్రపంచంలో కీలక వాణిజ్య మార్గమైన సిల్క్ రూట్ టిబెట్ రాజధాని లాసా, సిక్కింల నుంచి తూర్పు భారత్ వరకూ సాగేది. ఈ మార్గానికి నాథులా కనుమ కీలక లంకెగా ఉండేది. నాథులా కనుమ గుండా భారత సరిహద్దు దాటాక టిబెట్‌లోని చుంబీ లోయ వస్తుంది.భారత్, టిబెట్‌ల మధ్య శతా బ్దాలనాటి బహిరంగ వాణిజ్యానికి నాథులా కనుమ కీలక అనుసంధాన మార్గమై నిలి చింది. ఇది భారత్, చైనాల మధ్య మూడు బహిరంగ రవాణా మార్గాల్లో ఒకటిగా ఉంది. మిగిలిన రెండు ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదే శ్‌లలో ఉన్నాయి.

## అమెరికా ఆయుధ నిల్వలు ఘోరంగా


### పడిపోయాయి సీఎస్ఐఎస్ నివేదికలో వెల్లడి



**అమెరికా:** ప్రపంచంలో మాకు ఎదురులేదని, సైనిక, సాంకేతిక రంగాల్లో అమెరికాకు తిరుగులేదని విర్రవీగిన యూఎస్‌ను ఇరాన్‌ముప్పుతిప్పలు పెడుతున్నది. అమెరికా అజేయమైన సైనిక శక్తేంకాదు గత కొద్ది రోజులుగా పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధంతో తేలిపోయింది. తాజాగా ఇరాన్‌తో జరుగుతున్న సుదీర్ఘ సైనిక ఘర్షణల కారణంగా అమెరికా రక్షణ ఆయుధ నిల్వలు భారీగా పడిపోయినట్లు ప్రముఖ థింక్ ట్యాంక్ ' సెంటర్ ఫర్ స్ట్రాజిక్ అండ్ ఇంటర్నేషనల్ స్టడీస్ నివేదిక వెల్లడించింది. 2026 ఫిబ్రవరిలో ప్రారంభమైన ఈ యుద్ధంలో అమెరికా తన అత్యంత కీలకమైన రక్షణ క్షిపణులను పెద్ద మొత్తంలో ఉపయోగించాల్సి వచ్చింది. దీంతో ప్రపంచ పోలీస్ పాత్ర పోషిస్తున్న అమెరికాలో ఆందోళనలో మొదలయింది. ఇరాన్ యుద్ధ సమయంలో అమెరికా పేట్రియాట్ ఇంటర్‌సెప్టర్ల నిల్వ సుమారు 65% తగ్గిపోయిందని థింక్ ట్యాంక్ అంచనాలు వెల్లడిస్తున్నాయి. ప్రస్తుతం అమెరికా వద్ద 827 పేట్రియాట్, 278 థాడ్ క్షిపణులే ఉన్నట్లు పేర్కొంది. నిన్న ఇరాన్‌పై దాడికి ముందు గతం వారం రోజుల నుండి అమెరికా యుద్ధం ఆపివేయడానికి ఇదే కారణమని సదరు నివేదిక స్పష్టం చేస్తున్నది.

## ఇప్పుడు మా వంతు ఇరాన్‌పై భీకర


### దాడులకు పాల్పడుతాం డోనాల్డ్ ట్రంప్



**ఇరాన్:** కొద్దిరోజులు సద్దుమణిగింది అనుకున్న ఇరాన్-అమెరికా యుద్ధం మళ్లీ కొనసాగుతున్నది. ఇరాన్‌పై భీకర దాడులకు పాల్పడుతామని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ హెచ్చరించ డంతో పశ్చిమాసియాలో భయాందోళన పరిస్థితులు నెలకొన్నాయి. జోర్డాన్‌లోని అమెరికా సైనిక స్థావరంపై ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించడంతో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇరాన్ క్షిపణులను గాల్లోనే కూల్చివేశామని జోర్డాన్ సైన్యం తెలిపింది.ఇరాన్ దాడుల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగలేదని జోర్డాన్ సైన్యం స్పష్టం చేసింది. కాగా, ఇరాన్ దాడులకు ప్రతీకారంగా అమెరికా బుధవారం రాత్రి ఇరాన్‌పై వైమానిక దాడులకు పాల్పడింది. దీనిని అమెరికా సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. మరోవైపు జోర్డాన్, ఈజిప్టులోని అమెరికా గ్యాస్ నౌకలపై దాటిపట్ల ట్రంప్ ఘాటుగా స్పందించాడు. వాళ్లు దాడి చేశారు. ఇప్పుడు మా వంతు వచ్చింది. ఇరాన్‌ను ఊహించని రీతిలో దెబ్బ కొడుతాతమని హెచ్చరించారు.

# యాంటీ బయాటిక్స్ మందులను వాడుతున్న వారు ఈ జాగ్రత్తలను పాటించడం తప్పనిసరి

యాంటీ బయాటిక్స్ బ్యాక్టీరియా వల్ల వచ్చే ఇన్‌ఫెక్షన్లను నియంత్రించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే ఈ మందులు తీసుకునే సమయంలో ఆహారంపై కూడా ప్రత్యేక శ్రద్ధ అవసరం. సరైన ఆహారాన్ని తీసుకోకపోతే మందుల ప్రభావం తగ్గడమే కాకుండా విరేచనాలు, జీర్ణాశయ అసౌకర్యం వంటి దుష్ప్రభావాలు కూడా పెరిగే అవకాశం ఉంది. అందుకే యాంటీ బయాటిక్స్ వాడుతున్నప్పుడు ఏ ఆహారాలు తీసుకోవాలి, వేటిని నివారించాలి అనే విషయాన్ని తెలుసుకోవడం చాలా ముఖ్యం. యాంటీ బయాటిక్స్ ను వాడే సమయంలో శరీరంలోని మంచి బ్యాక్టీరియా కూడా కొంత మేర దెబ్బతింటుంది. దీంతో విరేచనాలు వంటి సమస్యలు వస్తాయి. ఈ పరిస్థితిలో ప్రోబయోటిక్స్ అధికంగా ఉండే పెరుగు వంటి ఆహారాలను తీసుకోవడం వల్ల పేగుల్లో మంచి బ్యాక్టీరియా తిరిగి పెరగడానికి సహాయపడుతుంది. జీర్ణవ్యవస్థ త్వరగా కోలుకోవడంలో కూడా ఇవి ఉపయోగపడతాయి.



**విటమిన్ కె తగ్గే చాన్స్..**

చాలా రోజుల పాటు యాంటీ బయాటిక్స్ తీసుకోవాల్సి వస్తే శరీరంలో విటమిన్ కె స్థాయిలు తగ్గే అవకాశం ఉంటుంది. అందువల్ల ఆకుకూరలు, ఆస్పరాగస్, గ్రీన్ టీ, బీఫ్ లివర్ వంటి విటమిన్ కె అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్యుల సలహాతో విటమిన్ కె సప్లిమెంట్లను కూడా తీసుకోవచ్చు. యాంటీ బయాటిక్స్ వల్ల కొన్నిసార్లు ఈస్ట్ పెరుగుదల ఎక్కువై ఈస్ట్ ఇన్‌ఫెక్షన్లు లేదా జీర్ణాశయ అసౌకర్యం ఏర్పడే అవకాశం ఉంటుంది. అలాంటి సమయంలో ఉల్లిపాయ, వెల్లుల్లి వంటి ఆహారాలు కొంత ఉపశమనం కలిగిస్తాయి. అలాగే ఈ మందుల వల్ల విటమిన్ బి స్థాయిలు కూడా తగ్గే అవకాశం ఉండటంతో బ్రోకోలీ వంటి ఆకుపచ్చ కూరగాయలను ఆహారంలో చేర్చడం ప్రయోజనకరం. యాంటీ బయాటిక్స్ తీసుకునే సమయంలో కొన్ని ఆహారాలను వీలైనంత వరకు దూరంగా ఉంచడం మంచిది. నిమ్మ, నారింజ, స్ట్రాబెర్రీ వంటి సిట్రిక్ యాసిడ్ అధికంగా ఉండే పండ్లు, టమాటో కెచప్, చాక్లెట్లు, శీతల పానీయాలు వంటి ఆమ్ల గుణాలు ఉన్న ఆహారాలు మందుల శోషణకు ఆటంకం కలిగించే అవకాశం ఉంటుంది. దీంతో యాంటీ బయాటిక్స్ ప్రభావం తగ్గుతుంది.

**ఇవి యాంటీ బయాటిక్స్‌ను అడ్డుకుంటాయి..**

పాలు, చీజ్ వంటి పాల ఉత్పత్తుల్లో ఉండే కాల్షియం కొన్ని యాంటీ బయాటిక్స్ శరీరంలో సరిగా శోషించకుండా చేస్తాయి. అయితే పెరుగు మాత్రం మినహాయింపు. ఇందులో ఉండే ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచి విరేచనాల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అలాగే ఐరన్ సప్లిమెంట్లు కూడా కొన్ని యాంటీ బయాటిక్స్ ప్రభావాన్ని తగ్గించే అవకాశం ఉండటంతో వాటిని ఒకేసారి తీసుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు. ధాన్యాలు, బీన్స్, పప్పుధాన్యాలు వంటి అధిక పీచు పదార్థాలు సాధారణంగా ఆరోగ్యానికి మంచివే. అయితే యాంటీబయాటిక్స్ తీసుకునే సమయంలో ఇవి ఆహారం జీర్ణమయ్యే వేగాన్ని తగ్గించి మందుల శోషణపై ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అందువల్ల మందులు వాడుతున్న రోజుల్లో వీటిని తీసుకునే సమయంపై వైద్యుల సూచనలు పాటించడం మంచిది.

యాంటీ బయాటిక్స్‌ను ఎప్పుడూ వైద్యుల సూచన మేంకే వాడాలి. మందులతో పాటు సరైన ఆహారా న్ని ఎంపిక చేసుకోవడం వల్ల చికిత్స మరింత ప్రభావవంతంగా ఉండటంతో పాటు దుష్ప్ర భావాల ప్రమాదాన్ని కూడా తగ్గించుకోవచ్చు.

# లేట్ నైట్ డిన్నర్ కాలేయ ఆరోగ్యానికి ముప్పు తప్పదా




ఇటీవలి కాలంలో ఫ్యాటీ లివర్ సమస్యలు ఎక్కువవుతున్నాయి. ప్రారంభ దశలో స్పష్టమైన లక్షణాలు కనిపించకపోవడంతో చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తుంటారు. అయితే సమస్యను పట్టించుకోకపోతే కాలేయ వాపు, ఫైబ్రోసిస్, లివర్ సిర్రోసిస్ వంటి తీవ్రమైన సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది.

**రాత్రి భోజనం మానేస్తే ఫ్యాటీ లివర్ తగ్గుతుందా**

ఆరోగ్య నిపుణుల ప్రకారం.. రాత్రి భోజనం పూర్తిగా మానేయడం ఫ్యాటీ లివర్‌కు పరిష్కారం కాదు. బదులుగా సరైన సమయంలో భోజనం చేయడం, పరిమిత మోతాదులో ఆహారం తీసుకోవడం, రోజువారీ కేలరీలను నియంత్రించడం, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు పాటించడం ముఖ్యం.

రాత్రి ఆలస్యంగా తినడం వల్ల సమస్యలు ఏమిటిరాత్రి ఆలస్యంగా భోజనం చేయడం వల్లఅవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం పెరుగుతుంది.అదనపు కేలరీలు శరీరంలో కొవ్వుగా పేరుకుపోవచ్చు.

కాలేయంలో కొవ్వు నిల్వ అయ్యే ప్రమాదం పెరుగుతుంది.జీర్ణక్రియ మందగించవచ్చు.

శరీర జీవక్రియపై ప్రభావం పడవచ్చు.

నిద్రపోయే సమయానికి కనీసం 2 నుంచి 3 గంటల ముందే రాత్రి భోజనం ముగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.ఫ్యాటీ లివర్‌ను నియంత్రించడానికి చిట్కాలుబరువును అదుపులో ఉంచుకోవాలిఅధిక బరువు ఉన్నవారు శరీర బరువులో 7 నుంచి 10 శాతం తగ్గించుకోవడం ద్వారా కాలేయంలో పేరుకుపోయిన కొవ్వును తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

**క్రమం తప్పకుండా వ్యాయామం**

వేగంగా నడక, సైక్లింగ్, ఈత, యోగా వంటి వాటిని వారానికి కనీసం 150 నుంచి 300 నిమిషాలు చేయడం ఆరోగ్యానికి మంచిది.

చక్కెర ఎక్కువగా ఉన్న ఆహారాలను తగ్గించాలి కూల్‌డ్రింక్స్, ప్యాకెట్ జ్యూస్‌లు, కేకులు, బిస్కెట్లు, స్వీట్లు వంటి చక్కెర అధికంగా ఉండే పదార్థాలను తగ్గించడం మంచిది.

**ప్రొటీన్ ఉన్న ఆహారం తీసుకోవాలి**

పప్పులు, పాలు, పెరుగు, పనీర్, గుడ్లు, చేపలు, సోయా, మొలకెత్తిన ధాన్యాలు వంటి ప్రొటీన్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం బరువు నియంత్రణకు, కండరాల బలానికి సహాయపడుతుంది.

**మద్యపానానికి దూరంగా ఉండాలి**

మద్యం కాలేయానికి తీవ్ర నష్టం కలిగించవచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు మద్యపానాన్ని పూర్తిగా నివారించడం మంచిది.

**ఫ్యాటీ లివర్ లక్షణాలు**

తరచూ అలసటగా అనిపించడం
పొత్తికడుపు కుడి వైపు అసౌకర్యం
బరువు పెరగడం
జీర్ణ సమస్యలుఆకలి తగ్గడం
ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులని సంప్రదించడం మంచిది.

# రోజూ నీళ్లు బాగా తాగితే మొటిమలు తగ్గిపోతాయా ఇందులో నిజమెంత

యుక్త వయసులో ప్రతిఒక్కరూ ఎదుర్కొనే ప్రధాన సమస్య మొటిమలు. ముఖంపై మొటిమలు రాగానే కొందరు రకరకాల క్రీములు ట్రై చేస్తుంటారు. కొందరు సరిపడా నీళ్లు తాగితే మొటిమలు తగ్గుతాయని సలహా ఇస్తుంటారు. ఈ నేపథ్యంలో ఎన్ని చిట్కాలు, ట్రీట్మెంట్స్ ట్రై చేసినా తగ్గని మొటిమలు కేవలం నీరు తాగితే తగ్గిపోతాయా అనే డౌట్ చాలా మందికి ఉంటుంది. అదే సమయంలో నిజంగా నీళ్లు ఎక్కువగా తాగితే మొటిమలు తగ్గుతాయా? అసలు మొటిమలకు కారణం ఏంటి, రోజూ ఎన్ని నీళ్లు తాగాలి, అసలు నీళ్లకు, మొటిమలకు ఉన్న సంబంధం ఏంటి అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం..చాలామంది ఇబ్బందిపడే సౌందర్య సమస్యల్లో మొటిమలు ప్రధానమైనవవి అని చెప్పొచ్చు. ముఖ్యంగా టీనేజ్‌లో, ఇరవైలలో మొటిమల సమస్య ఎక్కువగా ఉంటుంది. ఈ వయస్సులో ఉండే వారు ముఖంపై ఒక్క మొటిమ వచ్చినా ఇబ్బంది పడిపోతూ ఉంటారు. పింపుల్స్ సమస్యను తగ్గించడానికి రకరకాల క్రీమ్‌లు వాడుతుంటారు, ఇంటి చిట్కాలు పాటిస్తారు, ఫేస్ ప్యాక్‌లు వేస్తుంటారు, రకరకాలు ట్రీట్మెంట్స్ తీసుకుంటూ



ఉంటారు.ఇవి ఫాలో అయిన తర్వాత మొటిమలు తగ్గినా, మళ్లీ వచ్చేస్తుంటాయి. అయితే కొందరు నీళ్లు ఎక్కువగా తాగితే మొటిమల సమస్య తగ్గిపోతుందని సలహాలు ఇస్తుంటారు. నిజంగా నీళ్లు తాగితే మొటిమల సమస్య కంట్రోల్ అవుతుందా ఎంత ట్రై చేసినా తగ్గని మొటిమలు రోజూ ఎక్కువగా నీళ్లు తాగితే తగ్గిపోతాయా అనే సందేహాల గురించి ఈ స్టోరీలో తెలుసుకుందాం..

**మొటిమలకు కారణమేమిటి?**

చర్మంలోని వెంట్రుకల కుదుళ్లు, గ్రంధులు మూసుకుపోతే మొటిమలు వస్తాయి. వెంట్రుకల కుదుళ్లను తేమగా ఉంచడానికి మన శరీరం సెబమ్ అని పిలిచే సహజ నూనెలను ఉత్పత్తి చేస్తుంది. కొన్నిసార్లు గ్రంధులు సెబమ్‌ను అధికంగా ఉత్పత్తి చేస్తాయి. ఈ అదనపు సెబమ్ చనిపోయిన చర్మ కణాలు, టాక్సిన్స్‌తో కలిసి చర్మ రంధ్రాలను మూసేస్తుంది. దీనివల్ల, మొటిమలు వస్తాయి. అనారోగ్యకరమైన ఆహార అలవాట్లు, అధిక కాలుష్యం, జన్యుపరమైన కారణాలు, హార్మోన్ల మార్పులు కారణంగా మొటిమలు వస్తాయి.

**నీళ్లు సహాయపడతాయా?**

సరిపడా నీరు తాగితే చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని నిపుణులు అంటున్నారు. సరిపడా నీరు తాగితే చర్మం తేమగా ఉంటుంది, సాగే గుణాన్ని పెంచుతుంది, చర్మం పొడిబారడాన్ని నివారిస్తుంది.

తగినంత నీరు తాగితే, చర్మ కణాలు మరింత సమర్థ వంతంగా పనిచేస్తాయి. ఇది ఆరోగ్యకరమైన చర్మ పొర ఏర్పడటానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని కాంతి వంతంగా ఉంచుతుందని అధ్యయనం పేర్కొంది.

# పంజాబీ రెసిపీ చనా మసాలా



**కావాల్సిన పదార్థాలు**

కాబూలీ శెనగలు రెండున్నర కప్పు, టమాట ముక్కలు మూడు కప్పులు, పచ్చిమిర్చి - నాలుగు, అల్లం తరుగు అర స్పూను, వెల్లుల్లి తరుగు రెండు టీస్పూనులు, పసుపు ఒక టీస్పూను, కొత్తిమీర పొడి రెండు టీస్పూనులు, జీలకర్ర పొడి రెండు టీస్పూనులు, కారం ఒక టీస్పూను, గరం మసాలా ఒక టీస్పూను, ఉల్లిపాయ రెండు, ఉప్పు రుచికి తగినంత, నూనె సరిపడినంత

**తయారు చేసే విధానం**

కాబూలీ శెనగల్ని రాత్రంతా నీటిలో నానబెట్టాలి. ఉదయాన నీళ్లు వంపేసి పక్కన పెట్టాలి. స్టవ్ మీద కళాయి పెట్టి నూనె వేసి వేడి చేయాలి. అందులో ఉల్లిపాయల ముక్కలు వేసి వేయించాలి. అందులో అల్లం, వెల్లుల్లి తరుగు వేసి వేయించాలి. అవి బాగా వేగాక టమోటా ముక్కల్ని, కొత్తిమీర పొడి, పసుపు, జీలకర్ర పొడి, కారం వేసి బాగా కలపాలి. వీటిని బాగా ఉడికించాలి. బాగా వేగితే ఆయిల్ పైకి తేలుతుంది. అప్పుడు ముందుగా నానబెట్టిన కాబూలీ శెనగల్ని వేసి కలపాలి. రెండున్నర కప్పులు నీళ్లు కూడా వేయాలి. ఉప్పు వేసి, కాస్త కొత్తిమీర ఆకులు చల్లి మూత పెట్టేయాలి.

ఓ పావుగంట సేపు ఉడకనివ్వాలి. మధ్య మధ్యలో కలుపుతూ ఉండాలి.పావుగంట ఉడికాక అందులో గరం మసాలా వేసి బాగా కలపాలి. మళ్లీ మూత పెట్టేసి చిన్న మంట మీద మూడు నిమిషాల పాటూ ఉడకనివ్వాలి. మూత తీసి ఒకసారి బాగా కలపాలి. శెనగలు ఉడికాయో లేదో చూసుకోవాలి. ఉడకకపోతే మరికాసేపు చిన్నమంట మీద ఉడికించాలి. కావాలనుంటే పైన కొత్తిమీర మళ్లీ చల్లుకోవచ్చు.

అంతే చనా మసాలా సిద్ధమైనట్టే.


# జిమ్‌కి వెళ్లినా సరిపోదు ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల శరీరానికి జరిగే డ్యామేజ్ ఏంటో తెలుసా

ఈ రోజుల్లో చాలా మంది బిజీ లైఫ్ స్టైల్ లీడ్ చేస్తున్నారు. రోజంతా ఆఫసులో కూర్చొని పనిచేయడం, ప్రయాణాలు, ఫోన్లకు అతుక్కుపోవడం, టీవీ చూడటం వంటి అలవాట్ల వల్ల ఎక్కువ సేపు కూర్చోవాల్సి వస్తుంది. ఇది అందరికీ మామూలుగానే అనిపించినా, ఎక్కువససేపు కదలకుండా ఒకేచోట కూర్చోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. మన శరీరం ఎప్పుడూ కదులుతూ ఉండటానికి డిజైన్ చేయబడింది. కానీ, రోజంతా నిశ్చలంగా ఎక్కువసేపు కూర్చొని ఉండటం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది.

ప్రతి రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారు కూడా ఈ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. రోజుకి ఎనిమిది నుంచి 10 గంటలు కూర్చుని ఉంటే.. ఉదయం జిమ్‌లో గడిపే ఒక గంట సమయం ఆ నష్టాన్ని పూర్తిగా భర్తీ చేయలేదు. రోజుమొత్తంలో శరీరాన్ని కదిలిస్తూ ఉండటమే దీనికి సరైన పరిష్కారం. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల శరీరానికి ఎటువంటి హాని జరుగుతుందో క్లియర్‌గా వివరించారు

**బరువు పెరగడం, మెటబాలిజం తగ్గడం**

ఎక్కువసేపు శారీరకంగా కదలికలు లేకపోతే కేలరీలు ఖర్చు కావు. శరీర జీవక్రియ మందగిస్తుంది. ఇది ఊబకాయం, టైప్-2 డయాబెటిస్ (మధుమేహం) బారినపడే ప్రమాదాన్ని పెంచుతుంది.రక్తంలో షుగర్ లెవల్స్ పెరగడం, ముఖ్యంగా పొత్తికడుపు చుట్టూ



కొవ్వు పేరుకుపోవడం జరుగుతుంది. రోజంతా చిన్న చిన్న బ్రేక్స్ తీసుకుంటూ శరీరాన్ని కదిలించడం వల్ల మెటబాలిజం సరిగ్గా పనిచేస్తుంది.

**తప్పుడు భంగిమ, కండరాల బలహీనత**

తప్పుడు భంగిమ, కండరాల బలహీనత ల్యాప్‌టాప్‌లు, ఫోన్‌ల ముందు వంగి గంటల తరబడి కూర్చోవడం వల్ల శరీరంపై ఎక్కువ ఒత్తిడి పడుతుంది. దీని వల్ల నడుము నొప్పి, మెడ, భుజాల బిగుతు, తొడల వెనక భాగంలో బిగుతు ఏర్పడతాయి. పొత్తి కడుపు, పిరుదుల కండరాలు బలహీనపడతాయి. దీనికి పరిష్కారంగా స్ట్రెచింగ్, కండరాల్ని బలపరిచే వ్యాయామాలు చేయడం మంచిది.

**గుండె సంబంధిత సమస్యల ప్రమాదం**

గుండె సంబంధిత సమస్యల ప్రమాదం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల రక్త ప్రసరణ మందగిస్తుంది.రక్త ప్రసరణ తగ్గడం వల్ల సమయం గడిచేకొద్దీ రక్తపోటు (బీపీ), కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగి గుండె ఆరోగ్యం దెబ్బతింటుంది.

# చిరుతిండ్లు తినేద్దాం

ఆరోగ్యం కోసం వ్యాయామశాల వైపు ఎంతమందని చూడగలరు. వర్కవుట్లు అందరికీ వర్కవుట్ అయ్యే విషయం కాదు. మరి ఆరోగ్యంగా ఉండాలంటే చిరు ధాన్యా లను నమ్ముకోవాలని సూచిస్తున్నారు నిపుణు లు. ఖరీదైన సప్లిమెంట్స్ కాకుండా కాయ గూరలు, ఆకుకూరలు, పండ్లు తీసుకుంటే... భారీ కసరత్తులు చేయకుండానే ఆరోగ్యంగా ఉండొచ్చని సలహా ఇస్తున్నారు. ఇందుకోసం ప్రతిరోజూ ఆహారంలో అధిక ప్రొటీన్ ఉండేలా చూసుకోవడంతో పాటు సమతుల ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని చెబుతు న్నారు. స్నాక్స్ అనగానే బిస్కెట్లు, చాక్కెట్లు, కుర్‌కురే, చిప్స్, రస్నాలు గుర్తుకువస్తాయి. ఇవి నాలుకను ఎంత సంతోషపెడతాయో, ఆరోగ్యానికి అంత చేటుచేస్తాయన్నది జగమె రిగిన సత్యం. గుండె నాళాల్లో రక్త సరఫరాకు అంతరాయం కలిగించి, కొవ్వు పేరుకునేలా చేస్తాయి. తద్వారా హృదయ సంబంధ రోగా లకు బీజాలు వేస్తాయి.

వాటికి ప్రత్యామ్నాయంగా అదే ఆకారంతో రుచికి ఏ మాత్రం తీసిపోకుండా రాగి, జొన్న వంటి చిరుధాన్యాలతో చిప్స్, బిస్కెట్లు లభ్యమవుతున్నాయి. చక్కెర వాడకుండా తాటి బెల్లంతో అదే తీపిదనాన్ని, రుచిని కోల్పోకుండా తయారవుతున్న స్నాక్స్ దొరికేస్తున్నాయి. ఈ 'చిరు'తిళ్లను తినడం వల్ల ఆరోగ్యాన్ని సంపాదించుకోవచ్చు. అలాగే సిరిధాన్యాలతో



తయారుచేసిన నూడుల్స్, స్నాక్స్, నూకలు మార్కెట్‌లో లభ్యమవుతున్నాయి. ఆహారపదార్థాలు ఒక్కసారిగా మార్చకుండా రోజూ చేసుకునే ఆహారంలోనే చిన్న చిన్న మార్పులతో ప్రారంభించి అలవాటు చేసుకుంటూ వెళ్లాలి. ఒకరోజు రాగిసంకటి, ఒకరోజు జొన్నలు. చిరుధాన్యాలు చేసే మేలు అంతా ఇంతా కాదు. వారానికి ఒకసారి చిరుధాన్యాలతో చేసిన వంటకాలు ప్రారంభించి ప్రతిరోజూ వంటలో చిరుధాన్యాలకు కొంత చోటివ్వడంతో అనతికాలంలోనే ఆరోగ్యంలో, శరీరాకృతిలోనూ ఎంతో మార్పును గమనించవచ్చు.

TGTEL/25/A4111
మంచితనం
జర్నలిస్ట్ MANCHITANAM JOURNALIST DAILY దినపత్రిక
శుక్రవారం,
జూలై 31 2026





# దేశంలో తగ్గిన బంగారం డిమాండ్

**ముంబై:** భారతదేశంలో బంగారం ధరల్లో నిరంతరం చోటుచేసుకుంటున్న తీవ్ర వ్యత్యాసాలు, అస్థిరత కొనుగోలుదారులను వెనక్కి తగ్గేలా చేస్తున్నాయి. గరిష్ఠ స్థాయిల్లో ఉన్న ధరల కారణంగా వినియోగదారులు ఆభరణాల కొనుగోలును వాయిదా వేసుకోవడంతో ఈ ఏడాది జూన్ త్రైమాసికంలో భారతదేశంలో పసిడి డిమాండ్ 6 శాతం తగ్గి 131 టన్నులకు పరిమితమైంది. వరల్డ్ గోల్డ్ కౌన్సిల్‌జారీ చేసిన 'గోల్డ్ డిమాండ్ ట్రెండ్స్' నివేదికలో ఈ వివరాలు వెల్లడయ్యాయి.
అయితే, ధరలు భారీగా ఉండటంతో కొనుగోలు విలువ పరంగా మాత్రం రికార్డు స్థాయి నమోదు కావడం గమనార్హం. గతేడాది జూన్ త్రైమాసికంలో పసిడి డిమాండ్ విలువ రూ.1.32 లక్షల కోట్లుగా ఉంటే, ఈసారి ఏకంగా 50 శాతం పెరిగి రూ.1.98 లక్షల కోట్లకు చేరింది.

**ఆభరణాల డిమాండ్‌లో 15 శాతం కోత**

బంగారం రేట్లు మండిపోతుండటంతో వినియోగదారులు ఆభరణాలు కొనుగోలు చేయడాన్ని తగ్గించుకున్నారు. గతేడాది 89



టన్నులుగా ఉన్న ఆభరణాల డిమాండ్ ఈ త్రైమాసికంలో 15 శాతం తగ్గి 75 టన్నులకు పడిపోయింది. పరిమాణం తగ్గినప్పటికీ, విలువ పరంగా మాత్రం గతేడాది ఉన్న రూ.8 4,200 కోట్ల నుంచి 34 శాతం పెరిగి రూ.1.13 లక్షల కోట్లకు చేరింది.

**నాణాలు, బిస్కట్లు, జుఖీ పెట్టుబడులకు క్రేజ్**

ఆభరణాల అమ్మకాలు తగ్గినప్పటికీ, పెట్టుబడి సాధనంగా బంగారాన్ని భావించే వాళ్లు బంగారం బిస్కట్ల కొనుగోలు వైపే మొగ్గు చూపారు. వీటి డిమాండ్ 9 శాతం పెరిగి 50 టన్నులకు చేరింది. విలువ పరంగా చూస్తే రూ.43,700 కోట్ల నుంచి రూ.75,700 కోట్లకు భారీగా పెరిగింది. గోల్డ్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్‌లోకి మదుపరుల ప్రవాహం ఏడాది ప్రాతిపదికన 62 శాతం పెరిగి 4 టన్నులకు చేరింది.

# గూగుల్‌ను అధిగమించిన మైక్రోసాఫ్ట్ ఏఐ సూపర్ యాప్ గురించి సత్య నాదెళ్ల ఏమన్నారంటే

మైక్రోసాఫ్ట్ మరోసారి అంచనాలను మించి ఆర్థిక ఫలితాలు నమోదు చేసింది. 2026 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో కంపెనీ 90 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 8.6 లక్షల కోట్లు) ఆదాయం నమోదు చేసింది. క్లౌడ్, కృత్రిమ మేధ సేవలే ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా నిలిచాయి. ముఖ్యంగా అజుర్ క్లౌడ్ సేవల ఆదాయం 43 శాతం పెరిగింది. క్లౌడ్ వ్యాపారంలో గూగుల్‌ను మైక్రోసాఫ్ట్ వెనక్కి నెట్టిందని కంపెనీ వెల్లడించింది ఈ సందర్భంగా మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల కీలక ప్రకటన చేశారు. ఈ ఏడాది చివర్లో ఏఐ ఆధారిత 'కో పైలెట్ సూపర్ యాప్'ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సూపర్ యాప్ ద్వారా చాట్, కోడింగ్, కార్యాలయ సహకార టూల్స్, ఆటోమేటెడ్ ఏఐ ఏజెంట్లు వంటి అనేక సేవలను ఒకే వేదికపై అందించనున్నారు. వినియోగదారులతో పాటు వ్యాపార సంస్థల అవసరాలను కూడా తీర్చేలా




ఈ యాప్‌ను రూపొందిస్తున్నట్లు చెప్పారు కాగా, మైక్రోసాఫ్ట్‌కు 2026 ఒక రికార్డు స్థాయి ఆర్థిక సంవత్సరం అని సత్య నాదెళ్ల పేర్కొన్నారు కంపెనీ వార్షిక ఆదాయం 331 బిలియన్ డాలర్లను దాటిందని తెలిపారు. అందులో మొత్తం క్లౌడ్ వ్యాపారం ద్వారా 214 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్ ప్రధాన క్లౌడ్ వ్యాపారమైన అజూర్, తొలిసారిగా 100 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించిందన్నారు.

# బ్రిటిష్ పోర్టులపై అదానీ కన్ను



**న్యూఢిల్లీ:** ప్రముఖ బ్రిటిష్ కంపెనీలు ఒక్కొక్కటిగా భారత కంపెనీల పరమవుతున్నాయి. బ్రిటన్‌లో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రముఖ టీ బ్రాండ్ 'టెట్లీ', కోరస్ స్టీల్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి లగ్జరీ కార్లు ఇప్పటికే టాటా గ్రూపు పరమయ్యాయి. ఇప్పుడు అదానీ గ్రూపు కూడా బ్రిటిష్ కంపెనీలపై కన్నేసింది. అసోసియేటెడ్ బ్రిటిష్ పోర్ట్స్ (ఏబీపీ)లో 63.88 శాతం వాటా కొనుగోలుకు అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ (ఏపీసెజ్) సిద్ధమైంది. ఇందుకోసం 1,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.95,000 కోట్లు) వరకు చెల్లించేందుకు సిద్ధమైనట్టు సమాచారం.
ఏబీపీ చరిత్ర: ఏబీపీకి బ్రిటన్ చరిత్రలో అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ కంపెనీ ఇప్పటికే ఇంగ్లండ్, స్కాట్లాండ్, వేల్స్‌లో వ్యూహాత్మకంగా కీలకమైన 21 ప్రముఖ నౌకాశ్రయాలను నిర్వహిస్తోంది. గత ఏడాది ఈ నౌకాశ్రయాల ద్వారా 425 లక్షల టన్నుల ఎగుమతి, దిగుమతులతో 81.98 కోట్ల పౌండ్ల ఆదాయం, 58.65 కోట్ల పౌండ్ల నిర్వహణ లాభం ఆర్జించింది. యూకే సముద్ర వాణిజ్యంలో దాదాపు 25 శాతం ఈ నౌకాశ్రయాల ద్వారానే జరుగుతోంది. సరుకు రవాణా పరంగా యూకేలో అతిపెద్ద ఓడరేవు అయిన ఇమ్మింగ్‌హమ్, అత్యధిక ఎగుమతులు జరిగే సౌతాంప్టన్ కూడా ఏబీపీ నిర్వహణలోనే ఉన్నాయి. ఎవరి నుంచి?: ఏబీపీ ఈక్విటీలో కెనడాకు చెందిన రెండు పెన్షన్ ఫండ్ సంస్థలకు 63.88 శాతం వాటా ఉంది. సింగపూర్, కువైట్‌తోపాటు మరో రెండు ప్రైవేట్ ఈక్విటీ (పీఈ) కంపెనీల చేతిలో మరో 30 శాతం వాటా ఉంది. కెనడా పెన్షన్ ఫండ్స్ చేతిలో ఉన్న 63.88 శాతం వాటా కొనుగోలు కోసం అదానీ పోర్ట్స్ చర్చలు జరుపుతున్నట్టు సమాచారం. ఈ చర్చలు ఫలిస్తే బ్రిటిష్ నౌకా రంగంలో ఒక భారతీయ కంపెనీ పెట్టే అత్యధిక పెట్టుబడి అవుతుందని భావిస్తున్నారు. అయితే అదానీ గ్రూపు ఈ విషయంపై అధికారికంగా స్పందించలేదు.

## మళ్లీ 20 శాతం అప్పర్ సర్క్యూట్ 2 రోజుల్లోనే 44 శాతం పెరిగిన మహీంద్రా స్టాక్ కారణం ఇదే




దేశీయ స్టాక్ మార్కెట్లు లాభాల జోరును కొనసాగిస్తున్నాయి. ఈ వారంలో సూచీలు లాభాల్లోనే ట్రేడవుతుండగా గురువారం రోజు కూడా అదే కంటిన్యూ చేసింది. ఆరంభంలో తీవ్ర హెచ్చుతగ్గులకు లోనవగా ఆఖర్లో మాత్రం కొనుగోళ్లు కనిపిస్తున్నాయి. దీంతో స్వల్ప లాభాల్లో ఉన్నాయి. మధ్యాహ్నం 2 గంటల సమయంలో సెన్సెక్స్ 100 పాయింట్లకుపైగా లాభంతో 77750 స్థాయిలో ట్రేడవుతోంది. మరోవైపు నిఫ్టీ 40 పాయింట్లకుపైగా పెరిగింది. ఇక్కడే మనం వరుసగా అప్పర్ సర్క్యూట్లు కొడుతున్న ఒక స్టాక్ గురించి తెలుసుకుందాం. అదే ఎస్ఎంఎల్ మహీంద్రా లిమిటెడ్. ఇది వరుస సెషన్లలో 20 శాతం చొప్పున అప్పర్ సర్క్యూట్ కొట్టింది.
మంగళవారం రోజు రూ. 3810 వద్ద ముగిసిన ఈ షేర్ ధర బుధవారం సెషన్లో 20 శాతం పెరిగి రూ. 4566 వద్ద ముగిసింది. ఇక గురువారం సెషన్లోనూ అదే జోరు కొనసాగించింది. నేరుగా దాదాపు 10 శాతం లాభంతో రూ. 5024 వద్ద ఓపెన్ అవగా ఇంట్రాడేలో చివరకు 20 శాతం అప్పర్ ట్ కొట్టి రూ. 5479.20 వద్ద స్థిరపడింది. ఇది స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర కావడం విశేషం. ఇక 2 రోజుల్లో చూస్తే ఏకంగా 44 శాతం పెరిగింది. దీంతో ఇందులో ఇన్వెస్ట్ చేసిన వారికి అద్భుత స్థాయిలో లాభాలు వచ్చాయి.

## ఐటీ ఈజ్ బ్యాక్ జూన్‌లో క్రాష్ జులైలో రూ 4 లక్షల కోట్లతో జోష్ అసలు కారణం ఇదే




ఆర్టిఫిషియెల్ ఇంటెలిజెన్స్‌కు అన్ని రంగాల్లో డిమాండ్ పెరగడంతో ఆయా రంగాల షేర్లు ఇటీవలి కాలంలో భారీగా పుంజుకున్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో సంప్రదాయ ఐటీ స్టాక్స్‌లో విపరీతంగా అమ్మకాల ఒత్తిడి నెలకొనగా ఆయా స్టాక్స్ భారీగా పతనం అయ్యాయి. భారత దిగ్గజ ఐటీ కంపెనీలు టీసీఎస్, ఇన్ఫోసిస్ సహా హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, విప్రో, టెక్ మహీంద్రా ఇలా అన్నీ టాప్ కంపెనీల స్టాక్స్ జీవన కాల కనిష్ఠాలకు పడిపోయాయి. అయితే గత కొన్ని నెలలుగా మదుపరులు దూరంగా పెట్టిన భారత ఐటీ షేర్లు జులైలో మాత్రం ఒక్కసారిగా ఫేవరేట్‌గా మారిపోయాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ జులై నెలలో 15.66 శాతం ఎగబాకగా, ఈ రంగంలోని టాప్ కంపెనీలు కలిపి రూ. 3.82 లక్షల కోట్ల (దాదాపు రూ. 4 లక్షల కోట్లు ఇవాళ్టితో కలిపి) మార్కెట్ విలువను జోడించాయి. జూన్ వరకు కూడా కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావంతో ఐటీ కంపెనీల భవిష్యత్తుపై నెలకొన్న ఆందోళనలు తగ్గడం, షార్ట్ సెల్లర్లు కూడా తమ పొజిషన్లను మూసివేయడం ఈ ర్యాలీకి ప్రధాన కారణాలుగా విశ్లేషకులు చెబుతున్నారు. జులైలో నిఫ్టీ ఐటీ సూచీలోని అన్ని 10 కంపెనీల షేర్లు లాభాల్లో ముగిశాయి. వాటిల్లో పర్సిస్టెంట్ సిస్టమ్స్ 26 శాతం పెరగ్గా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేరు 25 శాతం పుంజుకుంది. ఎల్‌టీఐ మైండ్‌ట్రీ 24.6 శాతం ఎగబాకింది. ఇక టీసీఎస్ జులై నెలలో 20 శాతం, టెక్ మహీంద్రా 16.9 శాతం, కో ఫోర్జ్ 16.67 శాతం, ఇన్ఫోసిస్ 15.35 శాతం ఎగబాకాయి.

# కొనుగోళ్ల జోష్



**ముంబై:** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, లార్సన్ అండ్ టుబ్రో, ఇన్ఫోసిస్ వంటి బ్లూచిప్ షేర్ల కొనుగోళ్లు జోరుగా జరగడంతో బుధవారం బీఎ?సఈ సెన్సెక్స్ 888.68 పాయింట్లు (1.16 శాతం) పెరిగి 77,654.60 వద్ద ముగిసింది. ఎన్ఎసఈ నిఫ్టీ 264.85 పాయింట్లు (1.10 శాతం) ఎగబాకి 24,250.20 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 999.57 పాయింట్లు పెరిగి 77,765.49 స్థాయికి చేరుకుంది. సెన్సెక్స్ షేర్లలోని హిందుస్థాన్ యూనిలీవర్ అత్యధికంగా 4.70 శాతం, ఇన్ఫోసిస్ 4.50 శాతం, లార్సన్ అండ్ టుబ్రో 2.55 శాతం మేర పెరిగాయి. ట్రెంట్, టాటా స్టీల్, భారతీఎయిర్‌టెల్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు షేర్లు లాభపడిన వాటిలో ఉన్నాయి. ఇక అదానీ పోర్ట్స్ షేరు అత్యధికంగా 3.19 శాతం నష్టపోయింది. ఎస్ఎంఎల్ మహీంద్రా 1.51 శాతం నష్టాన్ని చవిచూసింది. కాగా, ఈక్విటీ వర్గాల సంపదగా భావించే బీఎసఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ రూ.4.19 లక్షల కోట్ల వృద్ధితో రూ.483.35 లక్షల కోట్లకు చేరింది. కాగా ప్రముఖ దుస్తుల తయారీ సంస్థ మీనాక్షి ఇండియా.. బీఎస్ఈ మెయిన్ బోర్డులో తన షేర్లను లిస్ట్ చేసింది. రూ.281.99 వద్ద షేరు లిస్టయింది.
డాలర్‌తో రూపాయి మారకం విలువ 6 పైసలు పెరిగి రూ.95.76కు చేరుకుంది. దీంతో రూపాయి వరుసగా నాలుగో రోజూ బలపడింది. ఆర్డీ ఇండస్ట్రీస్ ఐపీఓ ధర శ్రేణి రూ.50-53ఆర్డీ ఇండస్ట్రీస్ రూ.426 కోట్ల ఐపీఓ ఆగస్టు 5న ప్రారంభమై 7న ముగియనుంది.
ఒక్కో షేరు ప్రైస్‌బ్యాండ్‌ను రూ.50-53గా నిర్ణయించారు.

# ఫుడ్ డెలివరీలో స్విగ్గీ అదుర్స్ 3 నెలల్లో రూ.300 కోట్ల లాభం కానీ మొత్తంగా భారీ నష్టాలు

దిగ్గజ ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ కంపెనీ స్విగ్గీ ఈ ఆర్థిక సంవత్సరం 2026-27 తొలి త్రైమాసికం (ఏప్రిల్- జూన్) ఆర్థిక ఫలితాలను గురువారం మార్కెట్లు ముగిసిన తర్వాత వెల్లడించింది. ప్రస్తుత ఆర్థిక ఏడాది ఏప్రిల్- జూన్ క్వార్టర్‌లో కంపెనీ ఫుడ్ డెలివరీ బిజినెస్‌లో అదరొట్టింది. 3 నెలల కాలంలోనే దాదాపు రూ.300 కోట్ల నికర లాభాన్ని చూపించింది. అయితే, మొత్తం కంపెనీ వ్యాపారాలను కలిపి చూస్తే భారీగా నష్టాలను చవి చూసింది. క్యూ1లో కంపెనీ రూ.791 కోట్ల నికర నష్టాన్ని చూపించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ నికర నష్టం రూ.1197 కోట్లుగా ఉండగా ఇప్పుడు

**భారీగా తగ్గడం గమనార్హం.**

సమీక్షా త్రైమాసికంలో కంపెనీ వ్యాపార కార్యకలాపాల ద్వారా వచ్చిన ఆదాయం 37 శాతం మేర పెరిగి రూ. 6,182 కోట్లుగా చూపించింది. అంతకు ముందు సంవత్సరం ఈ మొత్తం రూ. 4961 కోట్లుగా ఉంది. మొత్తం కంపెనీ ఆదాయం చూస్తే రూ. 7023 కోట్లుగా ఉంది. మొత్తం ఖర్చులు 25 శాతం పెరిగి రూ. 7813 కోట్లకు చేరినట్లు కంపెనీ తన రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. అంటే రూ. 791 కోట్ల నికర నష్టం వచ్చినట్లయిందని తెలిపింది.

**లాభాలు తెచ్చిన ఫుడ్ డెలివరీ**

స్విగ్గీకి ఫుడ్ డెలివరీ బిజినెస్ లాభాలను తెచ్చిపెడుతోంది. ఈ కేటగిరీలో కంపెనీ నికర లాభం 48 శాతం మేర పెరిగి రూ. 299




కోట్లుగా నమోదు చేసింది. ఆదాయం 23 శాతం వృద్ధి సాధించి రూ.2,208 కోట్లుగా పేర్కొంది. ఇక ఇన్‌స్టామార్ట్ విభాగం చూస్తే రూ. 651 కోట్ల నికర నష్టాన్ని ప్రకటించింది. ఆదాయం మాత్రం 53 శాతం మేర పెరిగి రూ. 1232 కోట్లకు చేరింది. సమీక్షా త్రైమాసికంలో ఇన్‌స్టామార్ట్ డార్క్ స్టోర్ల సంఖ్య మరో 28 పెరిగాయి. మొత్తంగా చూసుకుంటే ఇన్‌స్టా మార్ట్ స్టోర్ల సంఖ్ 1171 కు చేరింది.

**అసలు మ్యాటర్ తెలిస్తే మీరే వెళ్లి తెచ్చుకుంటారేమో**

ఇన్‌స్టామార్ట్ విస్తరణలో కంపెనీ పెట్టుబడులు కొనసాగిస్తున్నప్పటికీ, ఆదాయం పెరిగిన వేగంతో పోలిస్తే మొత్తం ఖర్చులు తక్కువ వేగంతోనే పెరిగాయి. దీనిని బట్టి, ప్రధాన ఆహార పంపిణీ వ్యాపారం లాభదాయకంగా కొనసాగుతుండగానే క్విక్ కామర్స్ విభాగం వల్ల వస్తున్న నష్టాలు తగ్గుముఖం పడుతున్నాయని అర్థమవుతోంది. దీంతో పోలిస్తే, దీని ప్రధాన ప్రత్యర్థి అయిన జొమాటో జూన్ త్రైమాసికంలో రూ. 92 కోట్ల లాభాన్ని నమోదు చేయగా,రూ. 20,211 కోట్లకు చేరింది.

# గ్యాస్ ధరల నుంచి ట్రైన్ టికెట్ల వరకు

## ఆగస్టు 1 నుంచి కొత్త రూల్స్ మీ జేబుపై ప్రభావం చూపేవి ఇవే

ఈ 2026 సంవత్సరంలో జులై నెల సైతం ముగిసిపోతోంది. మరో రెండు రోజుల్లో కొత్త నెల ఆగస్టులోకి అడుగుపెడుతున్నాం. సాధారణంగా కొత్త నెల ప్రారంభమవుతుంటే కొత్త మార్పులు, ఆర్థిక పరమైన అంశాలకు సంబంధించిన కొత్త నిబంధనలు అమలులోకి వస్తుంటాయి. ఈ మార్పులు సామాన్య, మధ్య తరగతి కుటుంబాల బడ్జెట్‌పై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంటుంది. అలాగే ప్రజల జీవన వ్యయాలను పెంచుతూ జేబుకు చిల్లు పెట్టే కొన్ని ఆర్థిక పరమైన కొత్త రూల్స్ ఆగస్టు 1వ తేదీ నుంచి అమలులోకి రానున్నాయి. వంట గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పుల నుంచి రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్స్ వంటి కీలకమైన అంశాలు ఉన్నాయి. మరి ఆ కొత్త నిబంధనల గురించిన వివరాలు ఇప్పుడే మనం తెలుసుకుందాం.

**సిలిండర్ ధరల్లో మార్పు**

ప్రతి నెల 1వ తేదీన ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు గృహ అవసరాల, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను సమీక్షిస్తుంటాయి. ప్రస్తుతం ఆయిల్ ఉత్పత్తి దేశాల్లో భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు కొనసాగుతున్న క్రమంలో అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ మార్కెట్లో తీవ్ర హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. దీంతో అది దేశీయ గ్యాస్ వినియోగాన్ని ప్రభావితం చేయనుంది. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలను భారీగా పెంచారు. ఇరాన్- అమెరికా యుద్ధం కొనసాగుతున్న క్రమంలో దేశీయంగా గ్యాస్ సిలిండర్ ధరలు పెరగవచ్చుననే అంచనాలు ఉన్నాయి.

**రైల్వే తత్కాల్ టికెట్ బుకింగ్ కొత్త రూల్**

తరుచూ రైళ్లలో ప్రయాణం చేసే వారికి టికెట్ బుకింగ్స్‌లో వచ్చే మార్పులు తెలుసుకోవడం చాలా అవసరం. తత్కాల్ టికెట్ బుకింగ్ రూల్స్‌లో ఆగస్టు 1, 2026 నుంచి కొత్త




మార్పులను భారతీయ రైల్వే తీసుకొస్తోంది. రిజర్వేషన్ కౌంటర్ల వద్ద ప్రక్రియను సులబతరం చేయడానికి, ఇండియన్ రైల్వేస్ టోకెన్ల పంపిణీ సమయాన్ని తత్కాల్ టికెట్ బుకింగ్ ప్రారంభ సమయంతో సమన్వయం చేయనుంది. గతంలో ప్రయాణికులు అసలు బుకింగ్ కోసం తిరిగి వచ్చే ముందు, టోకెన్ పొందడానికి తరచుగా వేర్వేరు క్యూలలో నిలబడవలసి వచ్చేది. ఈ సింకింగ్ టైమ్‌లైన్ ఇబ్బందులను తొలగించి, ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది. ఇది భౌతిక బుకింగ్ కౌంటర్లను కూడా మరింత వ్యవస్థీకృతంగా చేస్తుంది.


**క్రెడిట్ కార్డ్ రివార్డ్స్**

భారతీయ బ్యాంకింగ్ సంస్థలు ఆగస్టు 1 నుంచి కొత్త నిబంధనలు తీసుకొచ్చేందుకు సిద్ధమవుతున్నాయి. సర్వీస్ ఛార్జీలు, క్రెడిట్ కార్డ్ ఫ్రేమ్‌వర్క్, అలర్ట్ ఫీజులను వ్యవస్థీకృతం చేస్తున్నాయి. దీంతో ఛార్జీలు పెరిగే అవకాశం ఉంది.

**సీకేవైసీ 2.0తో కస్టమర్ వెరిఫికేషన్**

బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు, మ్యూచువల్ ఫండ్ సంస్థల్లో కస్టమర్ వెరిఫికేషన్ కోసం ఆగస్టు 1 నుంచి సెంట్రల్ కేవైసీ విధానం అమలులోకి రానుంది. ఈ ఆధునిక వ్యవస్థ ద్వారా ఖాతాదారులు కొత్త బ్యాంక్ అకౌంట్ తెరిచిన ప్రతిసారీ లేదా కొత్త మ్యూచువల్ ఫండ్ కొనుగోలు చేసిన అందుబాటులో ఉంటుంది.

# నీరజ్ చోప్రాకు 5వ స్థానం
## జావెలిన్ ఫైనల్లో ముగ్గురు భారతీయులు



ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రాఅంచనాలు అందుకుంటూ కామన్వెల్త్ గేమ్స్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గ్లాస్గో వేదికగా జరుగుతున్న ఈ పోటీల్లో గురువారం జరిగిన జావెలిన్ అర్హత రౌండ్‌లో సత్తా చాటిన చోప్రా ఐదో స్థానంలో నిలిచాడు. అతడితో పాటు ఆకట్టుకున్న మరో ఇద్దరు భారత అథ్లెట్లు యశ్ వీర్ సింగ్, రోహిత్ యాదవ్‌లు సైతం ఫైనల్లో అడుగుపెట్టారు. అందర్నీ ఆశ్చర్యపరుస్తూ శ్రీలంకకు చెందిన రుమేశ్ పథిరగ ఈటెను 82.84 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానం సాధించాడు.కామన్వెల్త్ క్రీడల్లో జావెలిన్ త్రో పోటీ ఆసక్తి రేపుతోంది. గురువారం జరిగిన క్వాలిఫయింగ్ రౌండ్‌లో ముగ్గురు భాతర అథ్లెట్లు ఫైనల్ చేరారు. రెండుసార్లు ఒలింపిక్ విజేత నీరజ్ చోప్రాతో పాటు యశ్ వీర్ సింగ్, రోహిత్ యాదవ్‌లు పతక వేటకు అర్హత సాధించారు.చోప్రా 79.61 మీటర్ల దూరం ఈటెను విసరగా.. 78.37 మీటర్లకు పరిమితమైన రోహిత్ 9వ స్థానంతో, యశ్ (78.36 మీటర్లు) పదో ప్లేస్‌తో ఫైనల్ చేరారు. పారిస్ ఒలింపిక్స్‌లో 90 మీటర్ల మార్క్ అందుకొని స్వర్ణం ఎగరేసుకుపోయిన అర్షద్ నదీమ్(పాకిస్థాన్) సైతం 73.63 మీటర్లతో క్వాలిఫై అయ్యాడు. అయితే.. నేరుగా అర్హతకు నిర్దేశించిన 84 మీటర్ల దూరం ఏ ఒక్కరూ అందుకోలేదు. ఆగస్టు1వ తేదీ, శనివారం ఫైనల్ జరుగనుంది.

# హాకీ ప్లేయర్లకు కాషాయం జెర్సీ కలర్
## మార్పును సమర్థించుకున్న హాకీ ఇండియా




న్యూఢిల్లీ: హాకీ వరల్డ్ కప్ కోసం భారత జట్టు కొత్త జెర్సీలో దర్శనమివ్వనున్నది. నెదర్లాండ్స్, బెల్జియం దేశాల్లో జరగనున్న వరల్డ్‌కప్‌లో .. టీమిండియా ప్లేయర్లు కాషాయం రంగు జెర్సీల్లో ఆడనున్నారు. గతంలో ఉన్న బ్లూ కలర్ జెర్సీలను మార్చేశారు. దీనిపై ఇవాళ హాకీ ఇండియా ఓ స్టేట్మెంట్ రిలీజ్ చేసింది. సంప్రదాయ బ్లూ కిట్స్ స్థానంలో.. కాషాయ కిట్స్‌లో భారత మహిళల, పురుషుల హాకీ ప్లేయర్లు కనిపించనున్నట్లు హాకీ ఇండియా పేర్కొన్నది. వచ్చే నెల 15వ తేదీ నుంచి హాకీ వరల్డ్‌కప్ టోర్నీ జరగనున్న విషయం తెలిసిందే.జెర్సీ రంగు మార్పు గురించి మాజీ కెప్టెన్ వీరేన్ రస్కినా ప్రశ్నించారు. అయితే సాంకేతిక అవసరాల దృష్ట్యా జెర్సీ కలర్‌ను మార్చినట్లు హాకీ ఇండియా స్పష్టం చేసింది. బ్లూ రంగు సింథటిక్ పిచ్‌లపై విజిబులిటీ పెంచేందుకు జెర్సీ రంగును కాషాయానికి మార్చినట్లు హాకీ ఇండియా చెప్పింది. ఇటీవల సోషల్ మీడియాలో హాకీ ఇండియా కొత్త జెర్సీలపై ఓ పోస్టు కూడా పెట్టింది. జెర్సీ కలర్, డిజైన్ వెనుక కథ ఉన్నట్లు పేర్కొన్నది. కొత్త జెర్సీలు భారతదేశ గర్వానికి సంకేతమని చెప్పింది. ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్‌తో సంప్రదించిన తర్వాత ఆ రంగును మార్చి నట్లు హాకీ ఇండియా వెల్లడించింది.
కాషాయం రంగు.. ధైర్యానికి, త్యాగానికి, విజయానికి సంకేతంగా నిలుస్తుందని తన ప్రకటనలో హాకీ ఇండియా తెలిపింది. ప్రస్తుతం హాకీ పిచ్‌లు అన్నీ బ్లూ రంగులో ఉంటున్నాయని, సింథటిక్ పిచ్‌లు బ్లూ కలర్‌లో ఉండడం వల్ల.. బ్లూ జెర్సీలో ఇండియా ప్లేయర్లు ఆడడం ఇబ్బందిగా మారినట్లు గుర్తించారు. జెర్సీలు బ్లూ.. పిచ్ బ్లూ కావడం వల్ల.. ప్లేయర్ల మధ్య సమన్వయం లోపిస్తున్నట్లు భావించారు. అయితే ప్లేయర్ల మధ్య విజిబులిటీ పెంచేందుకే.. జెర్సీ కలర్‌ను మార్చినట్లు హాకీ ఇండియా చెప్పింది.పసుపు లేదా కాషాయం కలర్‌ను ఎంపిక చేసుకోవచ్చు అని కోచ్‌లు, ఆటగాళ్లు ఇచ్చిన సలహా మేరకే కాషాయం రంగును జెర్సీలకు ఎంపిక చేసినట్లు హాకీ ఇండియా చెప్పింది. సాంకేతిక కారణాలే కాకుండా, జాతీయ జెండాలో ఉన్న కాషాయాన్ని ఆ కలర్ సూచిస్తుందని హాకీ ఇండియా పేర్కొన్నది. జెర్సీపై మండలా ప్రేరణతో డిజైన్ చేసిన ప్యాటర్న్లు ఉన్నాయి. ఇది భారతీయ సంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలువనున్నది.అశోక చక్ర స్ఫూర్తితో డీప్ నేవీ బ్లూ బార్డర్ కలర్ వాడినట్లు హాకీ ఇండియా పేర్కొన్నది. ప్రొగ్రెస్‌కు, శాంతికి, ఫోకస్‌కు డీప్ నేవీ బ్లూ సంకేతంగా నిలుస్తుందన్నారు. ఛెస్ట్ మీద ఉన్న గ్రాఫిక్.. సుదర్శన చక్ర లాంటిందని హాకీ ఇండియా పేర్కొన్నది. దేవనాగరి భాషలో ఇండియా అని జెర్సీ ముందు భాగంలో రాసి ఉంటుంది. కాషాయంతో పాటు కొత్త డిజైన్‌తో కూడిన వైట్ కలర్ జెర్సీలు కూడా ప్లేయర్ల వద్ద ఉండనున్నాయి.

# బంగ్లాదేశ్ అత్యంత సురక్షితం
## దేశం తమీమ్ ఇక్బాల్




బంగ్లాదేశ్ లో భారత జట్టు పర్యటనపై సందిగ్ధత కొనసాగుతూనే ఉంది. షెడ్యూల్ ప్రకారం గతేడాది ఆగస్టులోనే 3 వన్డేలు, 3 టీ20లను ఆడేందుకు టీమిండియా వెళ్లాల్సి ఉంది. అయితే సమయంలో బంగ్లాదేశ్ లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో నాడు జరగాల్సిన సిరీస్‌ను ఈ ఏడాది సెప్టెంబర్‌కు వాయిదా వేస్తూ అప్పుడు నిర్ణయం తీసుకున్నారు.బంగ్లాదేశ్‌లో భద్రతపరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉద్దేశంతో తాజాగా బీసీసీఐ పునరాలోచనలో పడింది. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు తమీమ్ ఇక్బాల్ మీడియా సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. బంగ్లాదేశ్ అత్యంత సురక్షితమైన దేశమని, భారత్ తప్పకుండా తమ దేశానికి వస్తుందనే నమ్మకం ఉందని ఇక్బాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.'భారత్‌తో సిరీస్ జరుగుతుందా లేదా అనే విషయం గురించి ఇప్పుడే చెప్పలేను. కానీ, తప్పకుండా ఆ జట్టు బంగ్లాలో పర్యటిస్తుందని ఆశిస్తున్నాను. ఇప్పటికే భారతక్రికెట్ బోర్డుతో సంప్రదింపులు జరుపుతున్నాం. ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనేందుకు ప్రయత్నిస్తున్నాం. భారత్ – బంగ్లా మధ్య సిరీ స్ ఆసక్తికరంగా ఉంటుందని భావిస్తున్నా. భద్రత పరంగా బంగ్లాదేశ్ అత్యంత సుంక్షితమైన దేశం. ఇక్కడ వారికి ఎలాంటి ముప్పు ఉండదు. మా వైపు నుంచి అవస రమైన అన్ని చర్యలను తీసుకుంటున్నాం' అని తమీమ్ స్పష్టం చేశారు.

# త్రిమూర్తుల వీడ్కోలు భారత టెస్టు
## క్రికెట్‌లో ఓ శకం ముగిసింది






భారత టెస్టు క్రికెట్‌కు వెన్నెముకలా నిలిచిన అజింక్యా రహానేసైతం వీడ్కోలు పలికాడు. పునరాగమనం కోసం ఎదురుచూసి విసు గెత్తిపోయిన రహానే గుండెనిండా భాధతోనే రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ , చతేశ్వర్ పూజారాలతో కలిసి ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడిన రహానే.. సెలెక్టర్లు యువకులకే ప్రాధాన్యం ఇస్తుండడంతో ఇక వైదొలగడమే మంచిదని ఈ నిర్ణయానికి వచ్చాడు. టెస్టుల్లో టీమిండియా అగ్రస్థానానికి ఎగబాకడం నుంచి విదేశాల్లో చరిత్రాత్మక సిరీస్ విజయాల్లో భాగమైన ఈ మాజీ సారథిని బీసీసీఐ వీడ్కోలు మ్యాచ్ ఆడించకపోవడం అభిమానులను తెగ బాధిస్తోంది.సుదీర్ఘ ఫార్మాట్‌లో భారత జట్టును అజేయ శక్తిగా అవతరించడంలో కీలకమైన అజింక్యా రహానే అంతర్జాతీయ క్రికెట్‌కు అల్విదా చెప్పేశాడు. ఆస్ట్రేలియా పర్యటనలో బోర్డర్– గవాస్కర్ ట్రోఫీ (దీ+టు 2020–21) గెలుపొందిన సారథిగా రికార్డుకెక్కిన అతడు.. పునరామనం ఆశలు ఆవిరైన వేళ వీడ్కోలు వార్తతో అభిమానులను షాక్‌కు గురి చేశాడు. మూడేళ్ల క్రితం విరాట్, కోహ్లీ, రహానే.. వీళు లేని భారత టెస్టు జట్టును ఊహించలేం. ఎందుకంటే.. సుదీర్గ అనుభమున్న ఈ ముగ్గురికి కష్ట సమయంలో ఇన్నింగ్స్ నిర్మించడం, ప్రత్యర్థి బౌలర్లను విసిగించడం ఎలాగో బాగా తెలుసు.

టీమిండియా వరుసగా రెండుసార్లు డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరడంలో ఈ సీనియర్ త్రయం కీలక పాత్ర పోషించారు. అంతేకాదు టెస్టుల్లో రోహిత్ సేన అగ్రస్థానంలో నిలవడంలో ఈ ముగ్గురి వాటాను మరు వలేం. భారత క్రికెట్‌లో ఓ శకం ముగిసింది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్
## ప్రకటించిన అజింక్య రహానే



టీమిండియా సీనియర్ క్రికెటర్ అజింక్య రహానే(38) గురువారం అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలుచెప్పారు. ముంబై దేశవాళీ క్రికెట్ నుంచి భారతదేశపు గొప్ప టెస్ట్ విజయాల వరకు తనను తీసుకువెళ్లిన క్రికెట్‌కుఅజింక్య అన్నీ ఫార్మాట్ల క్రికెట్‌కు భారమైన హృదయంతో తప్పుకున్నాడు. ఆస్ట్రేలియాలో టీమిండియాకి కీలకమైన టెస్ట్ సిరీస్ విజయాలలో ఒకదానిని అందించిన రహానే సోషల్ మీడియా వీడియో ద్వారా తన నిర్ణయాన్ని ప్రకటించాడు. భారతదేశం తరపున 85 టెస్టులు, 90 వన్డేలు, 20 టీ20లు ఆడిన రహానే తన కెరీర్‌ని ముగించడానికి ఇదే సరైన సమయం అని తెలిపాడు.కాగా, విదేశీ గడ్డపై క్లిష్ట పరిస్థితుల్లో అతడు ఆడిన ఇన్సింగ్స్ టీమిండియాకు ఎన్నో చిరస్మరణీయమై విజయాలన్నందించాయి. ముఖ్యంగా ఆస్ట్రేలియా బోర్డర్–గవాస్కర్ సిరీస్‌లో ప్లేయర్స్ గాయాల బారిన పడినా జట్టును ముందుండి నడిపించి 2–1 తేడాతో సిరీస్ నెగ్గి ఇండియన్ క్రికెట్‌లో తన పేరును సువర్ణాక్షరాలతో లిఖించికున్నాడు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి రహానే కృత కృతజ్ఞతలు తెలిపాడు. టీమిండియా నుంచి వీడ్కోలు తీసుకున్నప్పటికి తన కిష్టమైన క్రికెట్ నుంచి దూరం కానని, ఐపీఎల్‌లో కొనసాగుతానని స్పష్టం చేశాడు.

# చేయి కోల్పోయి 'స్వర్ణం'తో
## మెరిసిన పారా అథ్లెట్ దిలీప్




ప్రతి ఒక్కరికి జీవితంలో ఉన్నతస్థితికి చేరాలనే కోరిక ఉంటుంది. లక్ష్యం చేరే సమయంలో ఎదురయ్యే అవరోధాలకు భయపడి కొందరు మధ్యలోనే ఆగిపోతారు. మరికొందరు మాత్రం అవరోధాలనే అవకాశాలుగా మార్చుకుని అనుకున్న లక్ష్యాన్ని అందుకుంటారు. కామన్వెల్త్ గేమ్స్ 2026లో 'స్వర్ణం' తో మెరిసిన పారా అథ్లెట్ దిలీప్ గవిత్ 'స్ఫూర్తిదాయకమైన' స్టోరీ కూడా ఇలాంటిదే.
కామన్వెల్త్ గేమ్స్2026లో.. 100 మీటర్ల టీ47 పోటీల్లో 10.71 సెకన్లతో గవిత్ పసిడి పతకం అందుకున్నాడు. సాధారణంగా రేసును పూర్తి చేసిన తర్వాత అథ్లెట్లు సంబరాలు చేసుకుంటారు. అలానే ఫొటోగ్రాఫర్లకు పోజులు ఇస్తుంటారు. కానీ గవిత్ మాత్రం అందుకు భిన్నంగా ఓ వ్యక్తి కోసం వెతికాడు. ఆ వ్యక్తి కనిపించగానే చిన్నపిల్లాడిలా ఎగిరి గంతేశాడు. గవిత్ కళ్లు వెతికిన వ్యక్తి వైద్యనాథ్ కాలే. ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న సమయంలో దిలీప్‌కు ఆశ్రయం కల్పించి.. శిక్షణ ఇప్పించాడు. డబ్బుల్లేక సరిగ్గా భోజనమే చేయలేని పరిస్థితుల్లో ఉన్న ఈ అథ్లెట్‌కు 11 ఏళ్ల వయసులోనే ఆశ్రయం కల్పించిన వైద్యనాథ్ కోచ్ కమ్ టీచర్‌గా మారారు.
'ఆయన నాకు గురువు కంటే ఎక్కువ. ఆయన ఇంట్లోనే ఉన్నా, వారి టేబుల్ మీదనే తిన్నా. ఆయన ఓ కొడుకులా నన్ను పెంచారు. అన్నం పెట్టి, శిక్షణ ఇప్పించి.. చదువు నేర్పించారు. ఇప్పుడు నేను ఇలా ఉండటానికి కారణం ఆయనే. జీవితాంతం రుణపడి ఉంటా' అని కోచ్ వైద్యనాథ్ గురించి చెబుతూ గవిత్ భావోద్వేగానికి గురయ్యాడు. అలానే వైద్యనాథ్ కాలే కూడా దిలిప్ గురించి మాటాడుతూ.. ' నేను దిలిప్?ను దత్తత తీసుకున్నా. నా ఇంటిపేరు ఇవ్వలేకపోయినా.. అతడు నా బిడ్డనే' అని వ్యాఖ్యానించారు.మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలోని తౌరన్‌డోంగ్రి గ్రామంలో దిలీప్ గవిత్ జన్మించాడు. చిన్నప్పుడే ప్రమాదవశాత్తూ పడిపోవడంతో కుడి చేయి తీవ్రంగా దెబ్బతింది. స్థానికంగా ఉండే ఆయుర్వేద వైద్యుడి అరకొర చికిత్స కారణంగా గవిత్.. తన చేయి కోల్పోయాడు. రానురాను కుటుంబానికి అతడు భారంగా మారాడు. మరో వైపు సొంత భూమి ఉన్నా నీటి సౌకర్యం లేకపోవడంతో వ్యవసాయం చేయడం కష్టంగా మారేది. దీంతో కుటుంబ సభ్యులు కూలీలుగా మారింది. చేయి లేకపోవడంతో గవిత్ పనిచేయలేకపోయేవాడు.

# కలిసొచ్చిన ఐపీఎల్ అనుభవం
## ఇంగ్లండ్ కోచ్‌గా స్టీఫెన్ ఫ్లెమింగ్






ఐపీఎల్‌లో 18 ఏళ్లు కోచ్‌గా సేవలందిచిన స్టీఫెన్ ఫ్లెమింగ్ మళ్లీ బిజీ కానున్నాడు. కోచ్‌గా సుదీర్ఘ అనుభవమున్న ఫ్లెమింగ్ ఇంగ్లండ్ టెస్టు కోచ్‌గా నియమితులయ్యాడు. బ్రెండన్ మెక్‌కల్లమ్ రాజీనామాతో ఏర్పడిన ఖాళీ.. న్యూజిలాండ్‌కే చెందిన ఫ్లెమింగ్‌తో భర్తీ చేసింది ఇంగ్లండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఊహించనట్టుగానే బెన్ స్టోక్స్ అనంతరం టెస్టు సారథిగా జో రూట్ కు పగ్గాలు అప్పగించింది ఈసీబీ.ఫ్రాంచైజీ క్రికెట్‌లో కోచ్‌గా అదరగొట్టిన స్టీఫెన్ ఫ్లెమింగ్ మళ్లీ అంతర్జాతీయ క్రికెట్‌లోకి వచ్చాడు. ఈసారి ఇంగ్లండ్ టెస్టు జట్టుకు ఫ్లెమింగ్ కోచింగ్ ఇవ్వనున్నాడు. న్యూజిలాండ్ మాజీ కెప్టెన్‌ను తదుపరి టెస్టు కోచ్‌గా నియమిస్తూ మంగళవారం ఈసీబీ ప్రకటన విడుదల చేసింది. జస్టిన్ లాంగర్, రవి శాస్త్రి, అలెస్టర్ కుక్, రాహుల్ ద్రవిడ్.. వంటి దిగ్గజాల పేర్లు వినిపించినా చివరకు ఫ్లెమింగ్‌కే ఈసీబీ జై కొట్టింది. పాకిస్థాన్‌తో సిరీస్ అనంతరం ఫ్లెమింగ్ బాధ్యతలు చేపటనున్నాడు. అప్పటివరకూ మార్కస్ ట్రెస్కోథిక్ తాత్కాలిక కోచ్‌గా కొనసాగనున్నాడు.
'క్రికెట్‌లో స్టీఫెన్ ఫ్లెమింగ్ ఎంతో గౌరవ ప్రదమైన వ్యక్తి.
అలాంటి వ్యక్తి ఇంగ్లండ్ పురు షుల టెస్టు జట్టుకు కోచింగ్ ఇచ్చేందుకు సిద్ధపడినందుకు మేము అదృష్టవంతులం. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతిభావంతులతో నిండిన ఇంగ్లండ్‌ను ఫ్లెమింగ్ గొప్పగా తీర్చిది ద్దుతా డని, విజయాల బాట పట్టిస్తాడని నేను నమ్ముతున్నా. అలానే ఆయన నేతృత్వంలో ఇంగ్లండ్ నిలకడగా రాణిస్తుందని ఆశిస్తున్నా' అని ఇంగ్లండ్ క్రికెట్ మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ వెల్లడించాడు.

# కామన్వెల్త్ గేమ్స్ 2026
## పసిడి వేటలో నీరజ్ చోప్రా



గ్లాస్గో వేదికగా జరుగుతోన్న కామన్వెల్త్ గేమ్స్ 2026 ఎనిమిదో రోజు క్రీడాభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఘట్టం ఆరంబమైంది. భారత 'గోల్డెన్ బాయ్', మాజీ ఒలింపిక్ ఛాంపియన్ నీరజ్ చోప్రా పురుషుల జావెలెన్ త్రో క్వాలిఫికేషన్ రౌండ్‌లో తన ప్రచారాన్ని ఘనంగా ప్రారంభించాడు. ఎనిమిదేళ్ల విరామం తర్వాత కామన్వెల్త్ గేమ్స్‌లోకి పునరాగమనం చేసిన నీరజ్, టాప్–3లో నిలవడమే లక్ష్యంగా మైదానంలోకి దిగాడు.
ఈ క్వాలిఫయింగ్ పోటీలో శ్రీలంకకు చెందిన రుమేష్ పతిరాగే తొలి ప్రయత్నంలోనే 82.84 మీటర్ల దూరం విసిరి ముందంజలో నిలవగా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్ 78.63 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. ఇక గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా తొలియత్నంలో 76.28 మీటర్ల దూరం సాధించి ఫైనల్ అర్హత దిశగా అడుగులు వేశాడు. అలానే నీరజ్ తన రెండవ ప్రయత్నంలో మెరుగైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో 5వ స్థానానికి చేరుకున్నాడు. అతను రెండో ప్రయత్నంలో 79.61 మీటర్ల త్రోను నమోదు చేశాడు.మరోవైపు అథ్లెటిక్స్ విభాగంలో భారత డెకాథ్లెట్ తేజస్విన్ శంకర్ 100 మీటర్ల స్ప్రింట్ రేసును 10.96 సెకన్లలో పూర్తి చేసి ఆకట్టుకున్నాడు. ఇక ఇప్పటికే భారత వెయిట్‌లిఫ్టింగ్ బృందం ఆరు పతకాలతో అద్భుత ప్రదర్శన చేయగా, రాబోయే ఈవెంట్లలో మరిన్ని పతకాలను సొంతం చేసుకునేందుకు భారత్ సన్నాహాలు చేస్తోంది. నీరజ్ ఫైనల్‌కు అర్హత సాధిస్తే పసిడి పతకం దిశగా భారత్ మరో అడుగు ముందుకేసినట్లేనని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఏ బౌలర్‌కి భయపడతావు వైభవ్
## సింగిల్ లైన్ ఆన్సర్ వైరల్




టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 15 ఏళ్ల వయసులోనే విధ్వంసకర బ్యాటింగ్ తో సెపరేట్ ఫ్యాన్ బేస్ ను సంపాదించాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మెన్ ఐపీఎల్ 2025లో తన అద్భుతమైన ప్రదర్శనతో వెలుగులోకి వచ్చాడు. అలానే ఐపీఎల్ 2026 సీజన్‌లో మరింత మెరుగ్గా రాణించి, ఈ ఎడిషన్‌లోనే అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. సూర్యవంశీ 16 మ్యాచ్‌ల్లో 776 పరుగులు చేసి, విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ వంటి స్టార్ ప్లేయర్లను అధిగమించి ఆరెంజ్ క్యాప్‌ను గెలుచుకున్నాడు.వైభవ్ ఐపీఎల్‌లో అంతర్జాతీయ స్టార్ బౌలర్లను కూడా అలవోకగా చితకబాదాడు. జస్ప్రీత్ బుమ్రా, పాట్ కమిన్స్ వంటి వారిని అతను చిత్తు చేసిన తీరు సూర్యవంశీ ప్రతిభకు ఉదాహరణ. ఈ క్రమంలో అసలు వైభవ్ ఏ బౌలర్ కి భయపడతాడు ఏ బౌలర్ కైనా భయపడతాడా అనే సందేహాలు చాలా మంది క్రికెట్ అభిమానుల్లో ఉన్నాయి. అలాంటి ప్రశ్నలకు సరిగ్గా సమాధానం దొరికే ఓ వీడియోను రాజస్థాన్ రాయల్స్ సోషల్ మీడియాలో ఒక వీడియోను పంచుకుంది.ఆ వీడియోలో.. ఏ బౌలర్‌నైనా ఎదుర్కోవా లంటే భయమా అని యాంకర్ అడిగినప్పుడు సూర్యవంశీ అదిరిపోయే మాస్ రిప్లయ్ ఇచ్చా డు. తాను భయపడే బౌలర్ ఇప్పటివరకు ఎవరూ లేరని బదులిచ్చాడు. ఈ చిన్న సమా ధానం సూర్యవంశీకి తనపై ఉన్న ఆత్మ విశ్వాసానికి నిదర్శనమని పలువురు క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. మరోవైపు వచ్చే నెలలో ప్రారంభం కానున్న దులీప్ ట్రోఫీ కోసం ఇషాన్ కిషన్ సారథ్యంలోని ఈస్ట్ జోన్ జట్టుకు సూర్యవంశి వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అంతేకాక ఆ జట్టుకు బీహార్ నుంచి ఎంపికైన ఏకైక ఆటగాడు సూర్యవంశీ కావడం గమన్హారం.

Printed by Published by Derangula Rani on behalf of Derangula Rani, printed at and published at 45-238/3, Srinivas Nagar, Jagathgirigutta, Qutubullapur editor Derangula Rani.VASISTA PRINTERS18-97, #306, 3RD FLOOR, RAJINIGANDHA COMPLEX, KAMALA NAGAR, CHAITANYAPURI, RANGAREDDY, TELANGANA - 500060 TGTEL/25/A4111